ANDHRA JYOTI, Vijayawada. Regd. No. H. 543

ఉదయం

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

సంపుటి 9 : సంచిక 50 | విజయవాడ, ఆగస్టు 20, 1968 మంగళవారం | 6 పేజీలు : 12 పైసలు

12178

File Copy
Dept. of Information and Public Relations, A.P.
Telephone

చందా రేట్లు

	ఏజెంటు ద్వారా ఉ.పై.	పోస్టు ద్వారా ఉ.పై.
ఒక మాసానికి	3-75	5-00
మూడు మాసాలకు	11-25	15-00
ఆరు మాసాలకు	22-50	30-00
సంవత్సరానికి	45-00	60-00

సర్క్యులేషన్ మేనేజర్

ఆంధ్రజ్యోతి, పో.బా.నెం. 334 విజయవాడ-2.

ఘనీభవించిన ప్రాణవాయువు

న్యూఢిల్లీ, ఆగస్టు 19— చంద్రమండలంలో విహరించే భూలోక యాత్రికులు ఘనీభవించిన ప్రాణవాయువు దుక్కలను ఉపయోగించవచ్చునట. ప్రాణవాయువును బరువైన టాంకులో మోసుకుపోయేబదులు సిగరెట్టు పెట్టె సైజులో ప్రాణవాయువు పెట్టెలను శాస్త్రజ్ఞులు తయారు చేస్తారు. రెండు అంగుళాల పొడవుగల ఒక ప్రాణ వాయువు దుక్క పీనులో మూడవ వంతు బరువు వుంటుంది అది చంద్రుడిలో మూడు గంటలసేపు గాలి పీల్చడానికి పనికి వస్తుంది.

ప్రపంచం బ్యాంకి ఋణాలపై మారటోరియం

కోరాలన్న సూచన అవమానకరమని లోకసభలో ఆర్థికమంత్రి శ్రీ మురార్జీ ప్రకటన

వడ్డీరేటు పెంపుదల ప్రభావం భారతదేశంపై ఉండదని స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 19 —

ప్రపంచం బ్యాంకి ఋణాలను తిరిగి చెల్లించే విషయంలో తాత్కాలికంగా నిలుపుదల చేయమని ప్రభుత్వం కోరాలని వచ్చిన సూచనను ఉప ప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్ నేడు లోకసభలో నిరాకరించారు.

"ఇది అగౌరవ చర్య" అని శ్రీ ఏ. గోపాలన్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఆయన చెప్పారు.

శ్రీ డి.ఎన్. పటోడియా వేసిన ప్రత్యేక వ్యవధి ప్రశ్నకు సమాధానం చెబుతూ, ప్రపంచ బ్యాంకి నుంచి తెచ్చుకొన్న ఋణాలపై 6.5 శాతం వడ్డీ పెంపుదల ప్రభావం భారతదేశంపై చెప్పుకోదగినంతగా వుండదని, భారత దేశానికి బ్యాంకి ద్వారా వచ్చిన ఋణాలలో ఎక్కువ భాగం అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ నుంచి రావడమే అందుకు కారణమని, ప్రపంచ బ్యాంకి నుంచి వచ్చిన ఋణం చాలా కొద్దిమాత్రమేనని శ్రీ దేశాయ్ తెలియజేశారు.

అంతర్జాతీయ అభివృద్ధి సంస్థను బలపర్చాలనే దృష్టితో ప్రభుత్వం ఉన్నదని, అందుమూలంగా వర్ధమాన దేశాలకు ఎక్కువ సహాయం లభిస్తుందని మంత్రి తెలియజేశారు.

ప్రపంచం బ్యాంకి ఇచ్చే ఋణాల రేట్లు ప్రపంచ పెట్టుబడి సంస్థల ధోరణులను ప్రతిబింబిస్తాయని, వాటి నుంచే ప్రపంచ బ్యాంకి ధనం సంపాదిస్తుందని ఆయన చెప్పారు.

ఋణాలు, వడ్డీలు తిరిగి చెల్లింపు ఐదువు దృష్ట్యా విదేశీ పెట్టుబడిని వాటాధనంగా అనుమతించే విషయం ప్రభుత్వం పరిశీలిస్తుందా? అని శ్రీ పటోడియా ప్రశ్నించారు. అది తిరిగి చెల్లించే సమస్య ఉండనందును, ఆకర్షణీయంగా ఉంటుందని ఆయన అన్నారు.

వాటాధనం ఏర్పాటు చేసే విషయంలో కూడా లాభాలు వచ్చి మొదటి పన్నెండుశాతం వరకు ఉంటుందని, దానిని విదేశాలకు తరలించవలసి ఉంటుందని, అందువలన ప్రభుత్వం ఋణాలు తీసుకోవడంగాని లేక వాటాధనం రూపంగా అనుమతించడం గాని ఏది లాభదాయకమైతే దానిని చేస్తుందని శ్రీ దేశాయ్ తెలియజేశారు.

వడ్డీరేటు పెంచడానికి ప్రపంచ బ్యాంకి డైరెక్టర్ల బోర్డులోని భారత ప్రతినిధి అభ్యంతరం తెలియజేశారా? అని శ్రీ హనుమంతయ్య అడిగిన ప్రశ్నకు, ప్రభుత్వం తన అభిప్రాయాన్ని తెలియజేయలేదని, అది అంత పెద్ద పెంపుదల కాదని మంత్రి తెలియజేశారు.

ఋణాలు తెచ్చుకునే విధానం పునరాలోచన జరుపుతుందా? అని శ్రీ హీరేన్‌ముఖర్జీ అడిగిన ప్రశ్నను శ్రీ మురార్జీ, ఎప్పుడూ ప్రభుత్వం పునరాలోచన చేస్తూనే ఉంటుందన్నారు.



ఆగస్టు 15వ తేదీ బెంగుళూరులో హెచ్ ఎం. టి. చైర్మన్ డాక్టర్ ఎస్ ఎం పాటిల్ విడుదలచేసిన 'తారిక్' రిస్టువాచి.



కేంద్ర ఆహార శాఖ మంత్రి శ్రీ జగ్‌జీవన్ రామ్‌కు కేంద్ర మంత్రి డాక్టరు కె. ఎల్. రావు నిన్న గాంధి పర్వతం పథకాన్ని వివరిస్తున్నప్పటి దృశ్యం

"ఉపప్రధాని శ్రీ మురార్జీదేశాయ్ రాజీనామా చేయాలి"

తన కుమారుని వ్యవహారాల గురించి అసత్యపు ప్రకటన చేసినట్టు లిమాయే ఆరోపణ

తీర్మానంలో పేర్కొన్న అంశాలు పూర్తిగా అసత్యాలని లోకసభలో శ్రీ దేశాయ్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 19—

లోకసభలో "అసత్య" ప్రకటన చేసినందుకు ఉప ప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్ రాజీనామా చేయాలని నేడు సంయుక్త సోషలిస్టు సభ్యుడు శ్రీ మధులిమాయే కోరారు.

తన కుమారుడు శ్రీ కాంతిలాల్ దేశాయ్ ప్రయోజనాలకు అనుకూలంగా తాను వ్యవహరించినట్టు శ్రీ లిమాయే చేసిన ఆరోపణలను ఉప ప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్ నేడు లోకసభలో త్రోసిపుచ్చారు.

సభ్యులతో, ప్రేక్షకులతో క్రిక్కిరిసి వున్న సభలో శ్రీ లిమాయే తన తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ, తన కుమారుని వ్యాపార సంబంధాల గురించి "అసత్య" ప్రకటన చేయడంలో ఉపప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్ నడవడిని, ఆయనను రాజీనామా చేయాలని సూచించక పోవడంలో ప్రధాని ప్రవర్తనను విరసించాలని సభవారిని కోరారు.

శ్రీ దేశాయ్ రాజీనామా చేయడమో, పార్లమెంటరీ కమిటీముందు విచారణకు సంసిద్ధుడు కావడమో జరపాలని శ్రీ లిమాయే వక్కాణించారు.

ఉపప్రధాని తన బాధ్యతలను పాక్షిక ప్రయోజనాలకు అతీతంగా నిర్వహించాలని శ్రీ లిమాయే విజ్ఞప్తి చేశారు.

లిమాయే ఆరోపణలకు మురార్జీ తిరస్కృతి

తన కుమారుడు శ్రీ కాంతిదేశాయ్ ప్రయోజనాలకు తాను అనుకూలంగా వ్యవహరించినట్టు వచ్చిన ఆరోపణలను ఉప ప్రధాని శ్రీ మురార్జీదేశాయ్ నేడు లోకసభలో త్రోసిపుచ్చారు.

శ్రీ లిమాయే తీర్మానం త్రోసిపుచ్చడానికి అర్హమైనది"

ప్రధాని ఇందిర వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 19.— ఉప ప్రధాని మురార్జీ దేశాయ్‌పై సంయుక్త సోషలిస్టు సభ్యుడు శ్రీ మధులిమాయే ప్రతిపాదించిన తీర్మానం "దురుద్దేశంతో కూడినట్టిదని, తిరస్కరించవలసినదానికి అర్హమైనదని" ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు లోకసభలో వివరించారు.

తన కుమారుని వ్యాపార సంబంధాల విషయమై సభను శ్రీ మురార్జీ దేశాయ్ పెడత్రోవను పట్టించినట్టు ఆరోపిస్తూ ప్రతిపాదించబడిన తీర్మానంపై జరుగుతున్న చర్చలో ప్రధాని శ్రీమతి గాంధి జోక్యం చేసుకొంటూ, శ్రీ మురార్జీ దేశాయ్ వ్యక్తిగత ప్రవర్తనను సభలో వున్న వారు కాని లేక్కిన వారు కాని ఎవరు శంకించకూడదని ఉద్ఘాటించారు.

(మిగతా 3 వ పేజీలో)

ఢిల్లీలో వివిధ రాష్ట్ర ఉద్యోగుల ప్రదర్శనలు

తమ కోర్కెలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి కొనిరావడానికై నిర్వహణ

న్యూఢిల్లీ, ఆగస్టు 19

వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రభుత్వోద్యోగులు సుమారు రెండు వేల మంది తమ కోర్కెలను కేంద్రం దృష్టికి కొనితెచ్చేందుకుగాను నేడిక్కడ ప్రదర్శనలు చేశారు.

ఈ ప్రదర్శనలను అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల సమాఖ్యవారు నిర్వహించారు.

ఈ ప్రదర్శనలో ఒక్క మద్రాసు, గుజరాత్ రాష్ట్రోద్యోగులు పాల్గొనలేదు.

ప్రదర్శకు లందరు వివిధ వర్ణాలతో కూడిన వినాదాలు గల పతాకలను పట్టుకుని తమ రాష్ట్ర భాషలో వినాదాలు చేస్తూ ప్రదర్శనలు జరిపారు.

జనపథ్ వద్ద గల బోట్ క్లబ్ లాన్స్‌వద్ద ఈ ఊరేగింపు అంతమైంది. అంతకు ముందే వందలాది కేంద్రోద్యోగులు ఊరేగింపు రాకకై వేచి వున్నారు.

మధ్యాహ్న భోజనాల సమయంలో దారిన పోయే వారంతా ఈ ఊరేగింపును తిలకించారు.

క్లబ్ లాన్స్ వద్ద జరిగిన సభలో పలువురు పార్లమెంటు సభ్యులు, అఖిల భారత సమాఖ్య కార్యదర్శులు, కేంద్ర కార్మిక సంఘ నాయకులు ప్రసంగించారు.

కోర్కెలను మన్నించని పక్షంలో దేశ వ్యాప్తంగా ఆందోళన చేయవలసిందని నాయకులు ఉద్బోధించారు.

దేశంమొత్తంమీద ఉద్యోగులందరికి ఒకే కరవుభత్యం సూత్రం, కార్మిక సంఘ హక్కుల మంజూరు. కార్మిక సంఘాలలో పాల్గొన్నారన్న నెపంతో అరెస్టు చేయబడిన ఉద్యోగుల విడుదల తమ ప్రధాన కోరికలని సమాఖ్య ప్రకటించింది.

ఈ ప్రదర్శనలగురించి నేడు లోకసభలో శ్రీ ఎస్. ఎమ్. బెనర్జీ ప్రస్తావించారు.

అసంబద్ధమైన అంశాలను ప్రస్తావించవలదని పిఠాపూర్ స్పీకర్ ఆదేశించినా శ్రీ ఎస్. ఎమ్. బెనర్జీ పరకుచేయక పార్లమెంటు ఎదుట ప్రదర్శనలు చేయరాదని నిషేధించడం జరిగింది. ప్రదర్శకులను "క్రిషిభవన్"కు పోవలసిందిగా చెప్పినట్టు అన్నారు.

ఉద్యోగుల కోర్కెలు ఏమిటో తెలుసుకోవడానికి ప్రధాన మంత్రి, ఆర్థిక మంత్రి కనీసం ఇంటర్వ్యూలైన ఇస్తారా అని శ్రీ బెనర్జీ ప్రశ్నించారు.

తమను ఎవరూ ఇంటర్వ్యూ కావాలని కోరలేదని. బీహార్ ప్రభుత్వోద్యోగుల కోర్కెలను తెలియజేసిన శ్రీ రామావతార్ శాస్త్రికి ప్రెసిడెంట్ పాలన అంటే సర్వ బాధ్యతలు కేంద్రంపై వుండడం కాదని, తాత్కాలిక రాష్ట్ర ఆదాయ పరిమితి ననుసరించి ఆర్థిక సహాయం చేయుగలవని ఓదార్పు చేసినట్టు శ్రీ మురార్జీ అన్నారు.

లఘుపరిశ్రమల సహాయానికై పెట్టుబడి సంస్థ ఏర్పాటు

ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదని రాజ్యసభలో మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ ఆలీ అహమ్మద్ వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 19 —

లఘు పరిశ్రమలకు సహాయం చేసేందుకు జాతీయ పెట్టుబడి సంస్థ ఏర్పాటుచేసే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని పారిశ్రామికాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ ఆలీ అహమ్మద్ నేడు రాజ్యసభలో తెలియజేశారు.

లఘు పరిశ్రమలకు ఋణాలు యిచ్చే ప్రస్తుత ఏర్పాటు సంతృప్తికరంగా లేదని మంత్రి అంగీకరించారు, ఆర్థిక సంస్థలు ప్రత్యేకంగా వ్యాపార బ్యాంకులు ఈ రంగానికి తగినంతగా ఋణాలను ఇవ్వడంలేదని ఆయన చెప్పారు.

శ్రీ చంద్రశేఖర్ మాట్లాడుతూ, పెట్టుబడిలేక లఘు పరిశ్రమలు ఇబ్బందులు పడుతుంటే, ఆర్థిక సంస్థలు బడా వ్యాపార సంస్థల ప్రయోజనాలను రక్షించే అలవాటులో వున్నాయని ఆరోపించారు.

పెద్ద పరిశ్రమలకు అనేక వనరులు వున్న విషయాన్ని మంత్రి అంగీకరించారు. ఋణాలు తెచ్చుకునేందుకు అంతర్జాతీయ సంస్థలతోసహా వాటికి ఉన్నాయన్నారు. చిన్నపరిశ్రమలకు ఈ అవకాశం లేదని, అందువలన, లఘు పరిశ్రమలరంగానికి సహాయంచేసేందుకు ప్రాంతీయ కార్యాలయాలుగల పెట్టుబడి సంస్థను ఏర్పాటుచేసే విషయం ప్రభుత్వంపరిశీలిస్తున్నదని ఆయన చెప్పారు.

లఘు పరిశ్రమలకు మరింతగా సహాయం లభించేందుకు హామీగా బ్యాంకులను క్రమబద్ధం చేయాలని శ్రీ భూపేష్ గుప్తా సూచించగా, అది పూర్తిగా ప్రత్యేక సమస్యయని శ్రీ అహమ్మద్ తెలియజేశారు.

అంతకు ముందు శ్రీ ఎం. పి. భార్గవ అడిగిన ప్రశ్నకు పారిశ్రామికాభివృద్ధి శాఖ డెప్యూటీ మంత్రి శ్రీ భానుప్రకాశ్ సింగ్ సమాధానం చెబుతూ, ఆ పెట్టుబడి సంస్థ, లఘు పరిశ్రమం, ప్రైవేట్ పెట్టుబడిదారులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక సంస్థల ప్రతినిధులతో కూడిన డైరెక్టర్ల బోర్డు యాజమాన్యం క్రింద పని చేస్తుందని చెప్పారు.

ఇంతవరకు లఘు పరిశ్రమలకు 2.83 కోట్ల రూపాయలు ఋణాలుగా యిచ్చినట్టు డాక్టర్ మహావీర అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఆయన తెలియజేశారు.

కేరళలో వరద ప్రమాదం

సహాయంగా కోటి ఇచ్చినట్టు లోకసభలో శ్రీ మురార్జీ వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 19— వరద పరిస్థితి ఎదుర్కొనడానికి కోటి రూపాయలను కేరళ ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చినట్టు కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మురార్జీ దేశాయ్ నేడు లోకసభలో తెలియజేశారు.

శ్రీ వాసుదేవన్ నాయర్, ఇతరులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఆయన పై విషయం తెలియజేశారు. కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ అధికారి ఆ రాష్ట్రంలో పర్యటించి వచ్చిన తరువాత కొన్ని మార్పులు చేశారని, మూడు కోట్ల రూపాయలు సహాయంగా ఇవ్వాలని నిర్ణయించబడిందని కూడా ఆయన చెప్పారు.

రివల్యూషనరీ సోషలిస్టు పార్టీలో చీలికలు

నూతన పార్టీ ఏర్పాటు

కాన్పూరు, ఆగస్టు 19— భారత రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ నుంచి చీలినవారు నూతన రివల్యూషనరీ సోషలిస్టు పార్టీని ఏర్పాటు చేశారు.

నూతన పార్టీకి శ్రీ శేషవర్మ కార్యదర్శిగా ఎన్నికయ్యారు.

ప్రస్తుత ప్రభుత్వాన్ని తొలగించడానికి మార్క్సిజం, జాతీయ సోషలిజం విజ్ఞానం గల మిలిటెంట్ సోషలిస్టు శక్తులను తమ పార్టీ అర్గనైజ్ చేస్తుందని ఆయన విన్న ఇక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు.

హైదరాబాద్ మున్సిపల్ మేయర్ పదవి

కాంగ్రెసు అభ్యర్థిగా శ్రీమతి కుముద్ నాయక్ నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 19— హైదరాబాద్ మున్సిపాలిటీ మేయర్ పదవికి కాంగ్రెసు పార్టీ అభ్యర్థినిగా శ్రీమతి కుముద్ నాయక్. డిప్యూటీ మేయర్ పదవికి శ్రీ కాశీరామ్‌లను ఏకగ్రీవంగా నిర్ణయించారు.

ఈ రెండు పదవులకు ఆగస్టు 28 వ తేదీన ఎన్నికలు జరుగుతాయి.

శ్రీమతి కుముద్‌నాయక్, ప్రముఖ ఏవియేషన్ డాక్టర్ వి. కె. నాయక్ భార్య. హైదరాబాద్ నగర మేయర్‌గా ఎనిచేసిన మహిళలలో ఈమె మూడవవారు.

ఇద్దరు పంజాబ్ మంత్రుల రాజీనామా

న్యూఢిల్లీ, ఆగస్టు 19— పంజాబ్ రెవిన్యూ మంత్రి శ్రీ పకీర్ చంద్ గుప్తా, వ్యవసాయ మంత్రి శ్రీ జస్‌దేవ్‌సింగ్ మంత్రివర్గం నుంచి రాజీనామాచేశారు.

వారిద్దరువురు తమ రాజీనామా లేఖలను ముఖ్యమంత్రికి, గవర్నర్‌కు పంపారు.

గోదావరి నీటిమట్టం పెరుగుదల

మూడు రోజులలో పది అడుగులు పొంగినట్టు వార్త

రాజమండ్రి, ఆగస్టు 19— గోదావరిపై రైలు వంతెన క్రింద నీటిమట్టం గత మూడు రోజుల నుంచి పది అడుగుల మేరకు పెరుగుతూ వస్తున్నది.

దవళేశ్వరం ఆనకట్టవద్ద నీటిమట్టం 6.9 అడుగులు.

ఈ సంవత్సరంలో ఇంత ఎక్కువగా నీటిమట్టం నమోదు కావడం ఇదే తొలిసారి.

కేరళ మార్క్సిస్టు వర్గంలో చీలికలు

ఫ్రంట్ ప్రభుత్వానికి దెబ్బఅని శ్రీ చంద్రశేఖరన్ వ్యాఖ్య

కొచ్చిన్, ఆగస్టు 19— కేరళ మార్క్సిస్టు కమ్యూనిస్టు వర్గంలో చీలికలు ఫ్రంట్ ప్రభుత్వ నిర్వహణకు, రాష్ట్రంలో శాంతి భద్రతలకు పుద్ద దెబ్బ కాగలదని కేరళ ఎస్. ఎస్. పి. (తిరుగుబాటువర్గం) అధ్యక్షులు శ్రీ కె. చంద్రశేఖరన్ ఆందోళనను వ్యక్తం చేశారు.

ఆయన ఒక విలేకరుల సమావేశంలో మాట్లాడుతు అటువంటి పరిస్థితే వాటిల్లితే ప్రభుత్వం అమలు చేసే అభివృద్ధికృతమైన పథకాలకు కలాపాలకు అవరోధం కాగలదని అన్నారు.

శ్రీ మధులిమాయే తీర్మానం ఓటమి

న్యూఢిల్లీ, ఆగస్టు 19— శ్రీ కాంతిలాల్ దేశాయ్ వ్యవహారంకు సంబంధించి ప్రధాని, ఉపప్రధాని ప్రవర్తనను విరసన తెలిపాలని కోరుతూ ఎస్.ఎస్.పి. నాయకుడు శ్రీ మధులిమాయే ప్రతిపాదించిన తీర్మానాన్ని నేడు లోకసభ 193-57 ఓట్లతో త్రోసిపుచ్చింది.

ఈ మొత్తం వ్యవహారం దర్యాప్తుకు 18 మంది సభ్యులతో ఒక కమిటీని నియమించాలని సూచిస్తూ తొలుత ప్రతిపాదించిన తీర్మానాన్నికూడా సభ త్రోసిపుచ్చింది.

హరించినట్టు వచ్చిన ఆరోపణలను ఉప ప్రధాని శ్రీ మురార్జీదేశాయ్ నేడు లోకసభలో త్రోసిపుచ్చారు.

నిజానికి తన కుమారునికివున్న వ్యాపకాలు చాలా స్వల్పమని శ్రీ మురార్జీ వివరించారు.

ఎస్.ఎస్.పి. నాయకుడు శ్రీ లిమాయే ఒక ప్రకటనను చేసిన వెంటనే శ్రీ దేశాయ్ సమాధానమిస్తూ పై విధంగా చెప్పారు.

మెస్సర్స్ దోస్తాల్ కంపెనీతో తన కుమారునికి వున్న సంబంధాల గురించి సభలో తాను తొలుత చేసిన ప్రకటనలను శ్రీ దేశాయ్ ప్రస్తావించారు. తనకు వ్యక్తిరేకంగా ఉద్యమం లేవనెత్తడానికి ఈ విషయం ప్రధానాంశం కావడం మిక్కిలి శోచనీయమని శ్రీ దేశాయ్ పేర్కొన్నారు.

ఒక మంత్రి కూమారైకాని లేదా కుమారుడు కాని వారి తండ్రి పదవులలో వుండగా వృత్తి వ్యాపార కార్యక్రమాలను వదలుకొనాలన్న ఆచారంకాని, నియమం కాని, నిబంధన కాని లేదని ఆ విషయం విస్మరించి తనపై ఈ "ఉద్యమం" లేవదీయడం మిక్కిలి శోచనీయమని ఆయన అన్నారు.

తన కుమారుని వ్యాపార సంబంధాల గురించి ఉద్దేశ్యపూర్వకంగా పథను పెడత్రోవ పెట్టించారన్న ఆరోపణను శ్రీ మురార్జీ త్రోసిపుచ్చారు.

భూసంస్కరణల చట్టం అమలు జరిగిన తీరు

పరిశీలనకు కమిషన్ నియమించే విషయమై రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఆగస్టు 19—

భూసంస్కరణల, భూకమతాల పరిమితి చట్టం ఫలితాలను గురించి పరిశీలించడానికి ఒక కమిషన్‌ను నియమించే విషయం రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నట్టు నేడిక్కడ తెలియవచ్చింది.

1961 సంవత్సరం ఫిబ్రవరి 2వ తేదీ నుంచి అమలులోనికి వచ్చిన భూకమతాల పరిమితి చట్టం క్రింద భూమిలేని పేదలకు పంచిపెట్టడానికి లభ్యమైన అదనపు భూమి చాలా తక్కువగా తేలినట్టు ఇక్కడ జరిపిన విచారణలను బట్టి తెలుస్తున్నది, పన్నెండు వందల పది ఎకరాలు మాగాణి, ఇరవై వేల నాలుగువందల ఎనభై ఒక్క ఎకరాలు మెట్టభూమి మాత్రమే అదనంగా ఉన్నట్లు లెక్కల బట్టి తెలుస్తున్నది. రాష్ట్రం మొత్తంగా రెండు కోట్ల 95 లక్షల ఆరవై ఏడువేల ఎకరాల మెట్ట భూమి, యాభై రెండు లక్షల ఎనభై తొమ్మిది వేల ఎకరాలు మాగాణి సాగులో ఉన్నది.

మొత్తం మిగులుతేలిన మాగాణి, మెట్ట భూమి విలువ 45 లక్షల రూపాయలు.

ఈ ఆర్థిక సంవత్సరంలో నష్ట పరిహారం క్రింది చెల్లించడానికి రాష్ట్ర ప్రభుత్వం 15 లక్షల రూపాయలు ఇచ్చినట్టు చెప్పబడుతున్నది. మిగులు భూమిని తీసుకున్న భూస్వాములకు ఈ మొత్తం చెల్లించాలి. మిగిలిన ధనాన్ని త్వరలోనే చెల్లిస్తారు.

ప్రభుత్వ ప్రతినిధి ఒకరు పత్రికల వారితో మాట్లాడుతూ, ప్రభుత్వాకీకరించిన ఇరవై అయిదు వందల యాభైనాలుగు ప్రకటనలలోనుపీడు వందలచెల్లు యిలయిదు కేసులలో మాత్రం అదనపు భూమి ఉన్నట్టు కనుగొనబడింది, ఇంకామిగిలిన వందలకేసులలో తొమ్మిది కేసులు పెండింగ్‌లో ఉన్నాయని ఆ ప్రతినిధి తెలియజేశారు.

జిల్లాలవారీగా అదనపు మాగాణి, మెట్ట భూమి ఎకరాలలో ఈక్రింది విధంగా ఉంది: నెల్లూరు 10, కడప 12, గుంటూరు 15, కృష్ణా 25, శ్రీకాకుళం 508, అనంతపురం 556, విశాఖపట్నం 248, పశ్చిమ గోదావరి 347, తూర్పుగోదావరి 210, చిత్తూరు 129, కర్నూలు 1308, హైదరాబాద్ 168, కరీంనగర్ 416, మెదక్ 1491, నిజామాబాద్ 955, వరంగల్ 468, అదిలాబాద్ 5459, మహబూబ్‌నగర్ 3515, ఖమ్మం 287 నల్గొండ 2230.

నూతన ఇరిగేషన్ ప్రాజెక్టుల క్రింద మరింతగా భూమి మాగాణిగా మారే హామీ ఏర్పడినందున భూకమతాల పరిమితి విధింపు సమస్య, నూతన సమస్యను సృష్టిస్తున్నది.

రాష్ట్రంలో భూసంస్కరణల ఫలితాలను గురించి ప్రణాళిక సంఘం నుంచి అందిన సర్వే నివేదికను రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు అధ్యయనం చేస్తున్నది.



1968 ఆగస్టు 20 మంగళవారం
శ్రీ కీలకనామ సంవత్సర
శ్రావణ బహుళ ద్వాదశి
ద్వాదశి : తె॥ 4.44 ఆరుద్ర : మ॥ 12.12
వర్జ్యం : రా॥ 1.05 నుంచి 2.48 వరకు

• • •

1968 ఆగస్టు 21 బుధవారం
శ్రీ కీలకనామ సంవత్సర
శ్రావణ బహుళ త్రయోదశి
త్రయోదశి : తె॥ 5.33 పునర్వసు : మ॥ 1.58
వర్జ్యం : రా॥ 10.22 నుంచి 12.03 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

దుర్భిక్ష పరిస్థితి

రాష్ట్రం మొత్తంలో దుర్భిక్షం విలయ తాండవం చేస్తున్నట్టు వార్తలపై వార్తలు శర పరంపరగా వస్తున్నాయి సాధారణంగా దుర్భిక్షానికి నిలయమైన రాయలసీమలోనే కాక, శ్రీకాకుళం, విశాఖ జిల్లాలలోనే కాక, తెలంగాణా జిల్లాలలోను, డెల్టా జిల్లాలలోను కూడా అనావృష్టి వల్ల వ్యవసాయం దెబ్బతింటున్నది.

1965-66 సంవత్సరంలో అనావృష్టి ప్రారంభమైంది కొన్ని ప్రాంతాలలో ఇది అనావృష్టికి వరుసగా నాలుగవ సంవత్సరమని తెలుస్తున్నది కొన్నిచోట్ల పైర్లు వేయలేదని, వేసినచోట్ల మాడిపోతున్నవని, మనుష్యులకు త్రాగడానికి నీరు, పశువులకు గ్రాసం లభించని దుస్థితి ఏర్పడిందని వార్తలు తెలుపుతున్నాయి.

ఇది ప్రకృతి వైపరీత్యంవల్ల ఏర్పడిన పరిస్థితి ప్రకృతి ఆగ్రహించినప్పుడు మానవుడు చేయగలిగిందేమీలేదు కాని, దానివల్ల ఏర్పడిన ఇబ్బందులను సాధ్యమైనంత తగ్గించడానికి యత్నించవచ్చు

రాష్ట్రానికి తక్షణ సహాయంగా రెండు కోట్ల రూపాయలను మంజూరుచేయాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది పదకొండు జిల్లాలలో సహాయ కార్యక్రమాలను నిర్వర్తించడానికి ఈ మొత్తం అవసరమని తెలియజేసింది.

ఈ ఏడాదికి మొదట కేటాయించిన నాలుగు కోట్ల 80 వేల రూపాయల ధన సహాయాన్ని అయిదున్నర కోట్లకు పెంచడానికి కేంద్రం అంగీకరించింది కాని దీన్ని ఏడుకోట్ల 80 వేలకు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం కోరుతున్నది ఇందులో రెండుకోట్లు తక్షణమే కావాలని కూడా అభ్యర్థించింది. పరిస్థితి తీవ్రత దృష్ట్యా ఈ సహాయాన్ని కేంద్రం జాప్యం లేకుండా విడుదల చేయడం అవసరం.

వరుసగా నాలుగు సంవత్సరాల అనావృష్టి అనుభవం వల్ల కొన్ని విషయాలు స్పుటంగా తెలియవస్తున్నాయి మనం ఇంత కాలంగా భారీ ప్రాజెక్టులపైన, మధ్యరకం ప్రాజెక్టులపైన ఎక్కువగా ధనాన్ని, శ్రమను వెచ్చించడం జరిగింది మనకు బ్రహ్మాండమైన జీవనదులున్నందున ఈ ప్రాజెక్టులు అవసరమే కాని, అనావృష్టి ఏర్పడినప్పుడు ఇవి కూడా పెద్దగా ప్రయోజనకరం కాలేవు ఈ మధ్య కొంతకాలంగా చిన్నరకం ప్రాజెక్టులపైన కూడా చాలా ఖర్చు చేశాము అయితే, వర్షాలే పడనప్పుడు వీటివల్ల కూడా పెద్దగా ప్రయోజనం పొందలేకపోతున్నాము

ఇందుచేత ఉపాయాంతరంగా గొట్టపు బావుల త్రవ్వకాన్ని భారీఎత్తున తలపెట్టవలసిన అవసరం కనబడుతున్నది ఇది వ్యయప్రయాసలతో కూడిన వ్యవహారమైనా ఇదే ప్రస్తుతం తరణోపాయంగా తోస్తున్నది. బావుల త్రవ్వకానికి అవసరమైన రిగ్ యంత్రాలను వీలైనన్నిచోట్ల నుంచి వీలైనన్నిటిని సంపాదించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్టు ఇటీవల మంత్రి శ్రీ విజయ భాస్కరరెడ్డి వెల్లడించారు ఒక యాభై రిగ్స్‌కు ప్రభుత్వం ఆర్డరు ఇచ్చినట్టు ప్రభుత్వాధికారి ఒకరు తెలిపారు

భూగర్భంలో అపారమైన జల సంపదవున్నది దాన్ని సక్రమంగా వినియోగించుకోవాలి ముందుగా ఎక్కడెక్కడ అట్టి జలాధారాలు సులభంగా లభ్యం కాగలవో సర్వే చేయించాలి బావుల త్రవ్వకానికి కావలసిన సాధన సంపత్తినేకాక, ధన సహాయాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇవ్వాలి బ్యాంకులుకూడా ఈ విషయంలో రైతులకు సహాయం చేయడానికి ముందుకు రావాలి.

ఈ కార్యక్రమాన్ని భారీ ఎత్తున వెంటనే తలపెట్టడం అవసరం. ఈ ఏడాది పరిస్థితి చూడగా తీవ్ర దుర్భిక్షం తప్పదనే భయం ప్రజలకు కలుగుతున్నది ఇతర రాష్ట్రాలకు తోడ్పడడం అటుంచి రాష్ట్రం తనకుతానైనా సహాయం చేసుకోగలదా అని అనుమానం కలుగుతున్నది, ఈసారి ఆంధ్రప్రదేశ్ మద్రాసు నుంచి ఆహార సహాయాన్ని అర్థించే అవసరం కలగవచ్చునని మద్రాసు మంత్రి మొన్న అనుమానం వెలిబుచ్చారు నిజంగా అట్టి దురవస్థ పట్టినా ఆశ్చర్యం లేదు. రాష్ట్రప్రభుత్వం ఈ దుస్థితిని ముందు జాగ్రత్తలు పడడం ద్వారా ఎదుర్కోవాలి దుర్భిక్ష ప్రాంతాలలో ప్రజలకు అన్ని విధాల సహాయాన్ని తక్షణమే అందజేయడానికి యత్నించాలి.

బోరోబుదూరు

ప్రపంచంలోని అత్యంత దర్శనీయమైన శిల్ప క్షేత్రాలలో బోరోబుదూరు ఒకటిగా కళావేత్తలు పేర్కొంటారు ఇందోనీసియన్లు బోరోబుదూరును ప్రపంచంలోని ఎనిమిదవ అద్భుతమని సగర్వంగా చెప్పుకుంటారు

జావాలో వున్న ఈ ప్రాచీన బౌద్ధ స్తూపం ఎంత ప్రాచీనమైనదో ఖచ్చితంగా ఎవరు చెప్పలేకపోతున్నారు గాని, క్రీస్తుశకం ఎనిమిదవ శతాబ్ది అంతంలో అది నిర్మితమైనట్టుగా ఒక ప్రతీతి వున్నది ఒకప్పుడు భారతీయ మతాలు, సంస్కృతి, భాష, ఆచార వ్యవహారాలు ఆగ్నేయాసియా అంతటా వ్యాపించాయి ముఖ్యంగా హిందూ, బౌద్ధమతాల ప్రభావం, భారతీయ శిల్పకళా ప్రభావం ఇందోనీసియన్ ద్వీపాలలో మరీ కొట్టవచ్చినట్టుగా కనబడుతుంది జావాలో హిందూ దేవాలయాలు, బౌద్ధ స్తూపాలు విరివిగా కనబడతాయి

వీటి అన్నిటిలోకి ప్రసిద్ధమైనది బోరోబుదూరు బౌద్ధ స్తూపం. భారతీయ శిల్పకళా సంప్రదాయాలను అనుసరించి నిర్మించినదైనా, వాటిలో కానరాని పెక్కు విశేషాలు ఈ నిర్మాణంలో కానవస్తాయని చెబుతారు. వందలాది ధ్యాన బుద్ధుల శిల్పాలు ఈ స్తూపంలోని ప్రత్యేకతగా పేర్కొంటారు "బోరోబుదూరు" పేరుకు "పెక్కుమంది బుద్ధు"లని అర్థమట నిర్మాణచాతురితో మహాశ్చర్యం కలిగించే ఈ క్షేత్రం చాలకాలంగా ప్రపంచ యాత్రికులను ఆకర్షిస్తున్నది

ఇప్పుడు ఈ స్తూపానికి ప్రమాదమేర్పడినదని ఒక వార్త తెలుపుతున్నది. దానిలోనికి నీళ్ళూరుతున్నవట రాళ్ళు పడిపోతున్నవట. ముఖ్యంగా ఉత్తరపువైపు కుడ్యం పడిపోయే స్థితిలో వున్నదట. అది పడిపోతే మొత్తం స్తూపమే పేకమేడవలె కూలిపోయే ప్రమాదం వున్నదట ఇది ప్రపంచ కళాభిమాను లెల్లరకు ఆందోళన కలిగించగల విషయం.

"బుద్ధుడు కేవలం ఇండియాకు, సోక్రటీస్ గ్రీసుకు, ఏసుక్రీస్తు ఇజ్రాయెల్‌కు, మహమ్మద్ అరేబియాకు, లియనార్డో డ విన్‌చీ ఇటలీకి, షేక్స్పియర్ ఇంగ్లండుకు, వోల్టేర్ ఫ్రాన్సుకు, టాల్‌స్టాయ్ రష్యాకు చెందరు తమ మాతృదేశం ఏదైనా, వీరు ప్రపంచ మహాపురుషులు, ఇదే విధంగా ప్రపంచ చారిత్రక స్థలాలుగా, కళాక్షేత్రాలుగా, యాత్రాకేంద్రాలుగా పరిగణించదగినవి కొన్ని వున్నాయి..."

కొన్నాళ్ళక్రిందట మొహెంజోదారోకు ప్రమాదంఏర్పడుతున్నదన్న వార్తపై వ్యాఖ్యానిస్తూ మేము ఒక సంపాదకీయంలో పై విధంగా వ్రాయడం జరిగింది మొహెంజోదారోను అట్టి ప్రపంచ చారిత్రక, యాత్రా కేంద్రంగా పేర్కొంటూ మేము వ్రాసిన పై మాటలే బోరోబుదూరుకు కూడా వర్తిస్తాయి.

బోరోబుదూరు జావాలోనిదైనా, అది ప్రపంచ ప్రజలకే అమూల్యమైనది. అది ప్రపంచ వాసులందరి సమష్టి కళానిక్షేపం దాన్ని కాపాడుకోవలసిన బాధ్యత ప్రపంచ దేశాలన్నిటికి వున్నది ప్రాచీన భారతీయ సంస్కృతికి చెందిన ఒక శాఖపై కుసుమించిన అపూర్వ పుష్పంగా బోరోబుదూరు భద్రతపట్ల ఇండియాకు కూడా విశేషమైన బాధ్యత వున్నది. దానికి తన చేతనైన సహాయం అది చేయాలి.

కొన్నేళ్ళ క్రిందట బోరోబుదూరు స్తూపం మరమ్మతును ప్రారంభించి, ధనం లేక మధ్యలో వదలివేయడం జరిగిందట. పునరుద్ధరణకు ఎనిమిదేళ్ళ కాలం, ముప్పయి లక్షల డాలర్ల వ్యయం పట్టవచ్చునట ఇదొక పెద్ద మొత్తం క్రింద లెక్క కాదు యునెస్కో వంటి ప్రపంచ సంస్థ తలచుకుంటే ఈ మహత్కార్యానికి ధనం సమకూర్చడంగాని, సాంకేతిక సహాయం అందజేయడం గాని కష్టం కాబోదు బోరోబుదూరు వంటి అపురూప యాత్రాకేంద్రాన్ని, శిల్పక్షేత్రాన్ని పరిరక్షించడానికి తోడ్పడడంకంటె యునెస్కోగాని, ఆ సంస్థ సభ్యదేశాలుగాని నిర్వర్తించదగు మహత్తర కర్తవ్యం మరి లేదు.

ఏజెన్సీ ప్రాంతాల ప్రజల ఇబ్బందులు

"ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి

నర్సీపట్నం ప్రాంతంలో రాష్ట్ర శ్రేయస్సుకోసం కోట్ల రూపాయల వ్యయంతో తలపెట్టిన మహత్తర కార్యక్రమాలు పూర్తిచేసేందుకు అహోరాత్రులు పనిచేస్తున్న అసంఖ్యాకమైన సిబ్బంది కనీస సౌకర్యాలులేక నానా కడగండ్లుపడుతున్నారు.

ఈ ప్రాంతాలు ఒకసారిసందర్శిస్తే-అవకాశాలు లేకపోవడం వేరుకాగా- అవకాశాలు ఉండి కూడా, తత్సంబంధినవారు, ఈ ఉద్యోగులకు కాగా, అక్కడి ప్రజలకు కానతగిన సౌకర్యాలు సమకూర్చడంలో అశ్రద్ధ వహించారనే అభిప్రాయం ఏర్పడుతుంది.

విద్య, వైద్యం, రవాణా ముఖ్యంగా ఈ సందర్భంలో పేర్కొనదగినవి.

రాష్ట్రం మారుమూల ప్రాంతం కీకారణ్యాలలో, ఆగస్టు మొదటివారంలో ముఖ్యమంత్రి పర్యటించినపుడు విద్యుచ్ఛక్తిబోర్డు యాజమాన్యంలో అక్కడ పనిచేస్తున్న వందలాది ఉద్యోగులు అడుగడుగున తమగోడు మనవి చేసుకొని కనీससౌకర్యాల కల్పనకు ఆలోచించవలసిందిగా ఆయనను వేడుకున్నారు.

వారిని ఆందోళనపరిచిన ఒకచిక్కు సమస్యను మాత్రం ముఖ్యమంత్రి అక్కడికక్కడే పరిష్కరించారు. ఇది ఉద్యోగులకు సంబంధించినది.

75 మంది పనివారిని ఉద్యోగంనుంచి ఆగస్టు 15 వ తేదీ తర్వాత తొలగించనున్నట్లు విద్యుచ్ఛక్తి బోర్డు నోటీసులుఇచ్చినదగ్గిలా ఎగువ,దిగువసీలేరు కార్మిక సంఘం ప్రతినిధులు దొంకరాయివద్ద సత్యాగ్రహం చేసినముఖ్యమంత్రికారునుఅపీతమగోడు నివేదించుకున్నారు. బోర్డు అధికారులతో చర్చించిన తర్వాత, ఆ రోజు సాయంకాలమే ఒక సభలో మాట్లాడుతూ వారిని ఉద్యోగం నుంచి తొలగించడం జరగదని శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రకటించారు.

ఇంతకుముందే 800 మంది కార్మికులనుతొలగించారు. ప్రస్తుతం మొత్తం 670 మంది మాత్రం పనిలో వున్నారు. వారిపై నెలకు 75 వేల రూపాయలు మాత్రం ఖర్చవుతున్నది.

ఈ ప్రాజెక్టుపై ఎగ్జిక్యూటివ్ యింజనీర్లు, 14 మంది అసిస్టెంట్ ఇంజనీర్లు, 98 మంది సెక్షన్ ఆఫీసర్స్, ఆఫీసు సిబ్బంది 8మంది మార్చలంటంతో కొనసాగించుకుంటూ వారిపై నెలకు 95 వేల రూపాయలు ఖర్చు పెడుతూ, కార్మికులను ఉద్యోగాలనుంచి తొలగించి పొదుపు చేస్తామనడం, ముఖ్యమంత్రి దృష్టిలో కూడ సమంజసమనుపించినట్టు లేదు. అందుకే ఆయన ప్రస్తుతానికి 75 మంది ఉద్యోగాలు కాపాడారు.

రవాణా అసౌకర్యం

చిట్టడవులలో ఉన్న దిగువసీలేరు నర్సీపట్నానికి (దగ్గర పట్టణం) వందమైళ్ళ దూరంలో ఉన్నది. ఈ ప్రాజెక్టులో పనిచేసేవారు సుమారు 15 మైళ్ళ విస్తీరంలో తమ పనిచేస్తుంటారు. వారికి ముఖ్య కేంద్రం "దొంకరాయి" అనే చిన్నగ్రామం. అక్కడే దిగువసీలేరు కొరకు అనకట్టు నిర్మాణం తలపెట్టారు. దానికి దిగువన మరికొంత దూరంలో ముత్తగూడెం, పోల్లూరు అని మరి రెండు చిన్న గ్రామాలు ఏర్పడుతున్నవి. ఇక్కడ పవర్‌హౌస్ కడుతున్నారు.

ఈ ప్రాంతమంతా తూర్పుగోదావరి జిల్లాలో ఉన్నది. నర్సీపట్నం నుంచి ఎగువసీలేరుకు అక్కడి నుంచి 20 మైళ్ళ దూరానగల దొంకరాయికి పక్కా రోడ్డు ఉన్నప్పటికి ప్రయాణీకుల బస్సు ఎగువసీలేరు వరకే నడుపుతున్నారు. ఈ బస్సు సర్వీసు మూడు గ్రామాలకు పోడిగించడం అత్యావశ్యకం.

విద్య, వైద్యం

దొంకరాయి ప్రాథమిక పాఠశాలలో సుమారు 200 మంది విద్యార్థులు ఉన్నప్పటికి ఆ పాఠశాలను నిర్వహిస్తున్న అధ్యక్షురిగా ఎంచాయతీ సమితి వారు అక్కడి ఒక్కరే అధ్యాపకుని నియమించారు, వేరే ఇంకెక్కడా చుట్టుపక్కల పాఠశాల కూడా లేనందున కనీసం ఇక్కడైనా మరొక ఇద్దరు, ముగ్గురు అధ్యాపకులు అవసరమనడం అసమంజసం కాదు.

వైద్య సౌకర్యాలు కూడా చాలా వెనుకబడి ఉన్నవి. దొంకరాయిలో ఒక ఆస్పత్రి. ఒక వైద్యుడు ఉన్నాడు. ముత్తగూడెంలో వైద్యుడు లేని అనుమతిఉన్నది. వైద్యుడు ఉన్న అనుమతిలో మందులు ఏమీ దొరకవనీ, పైగా కొనుక్కునేందుకు కూడా కనీసం వందమైళ్ళు వెళ్ళవలసి వుంటుందని అక్కడి వారు కొందరు ఈ విలేకరికి తెలిపారు, ప్రసూతికాలకానీ. లేడీ డాక్టర్ కానీ లేకపోవడం వల్ల గర్భిణీ స్త్రీలు యమయాతనలకు గురికావలసి వస్తున్నది. కోట్ల రూపాయల ఖర్చుతో ప్రాజెక్టులు నిర్మిస్తున్నా వేలాది మంది వాటి నిర్మాణ కార్యక్రమంలో నిమగ్నమైఉన్నా వైద్య సౌకర్యాలు మధ్యయుగంలో వలె ఉండడం ఆశ్చర్యం కలుగజేస్తుంది.

ప్రాజెక్టు-కొన్ని వివరాలు

ఆంధ్రప్రదేశ్ ఒరిస్సా సరిహద్దులలో ముత్తగూడెం సమీపాన దిగువ సీలేరు విద్యుచ్ఛక్తి కేంద్ర నిర్మాణం జరుగుతున్నది. 30 మైళ్ళ ఎగువన "దొంకరాయి"వద్ద సీలేరు నదికి చిన్నపాటి కట్ట కట్టి ఆ జలాశయం నుంచి ఒక సొరంగంద్వారా ముత్తుగూడెం వరకు నీటిని వంపాలని తలపెట్టారు.

సొరంగం కాక కాలువ త్రవ్వాలంటే కొండల చుట్టూ తిరిగి 40, 50 మైళ్ళ పొడవు త్రవ్వకం జరగవలసి రావడం అటువుండగా ఒక్కొక్కచోట కొండలు తొలిచేందుకు అయిదు వందల అడుగుల లోతు త్రవ్వవలసి వుంటుంది.

అందువల్ల రెండుమైళ్ల పొడవున నరాసరి ఒక సొరంగం త్రవ్వితే ప్రయోజనకరంగా ఉండగలదనే ఖర్చుకూడ తక్కువ కాగలదని ఆలోచించారు.

గత సంవత్సరం ఈయేడు ఏకఖండికగా ఉన్న రాతిని పిండిచేసి సుమారు రెండు వేల అడుగుల పైచిలుకు సొరంగం త్రవ్వగలిగారు.ముందు మరొక కోటి 75 లక్షల రూపాయల కార్యక్రమం తలపెట్టారు. గుర్రపు డెక్క ఆకారంలో ఉండగల ఈ సొరంగం వైశాల్యం 32 అడుగులు అయినా ప్రస్తుతం 13అడుగుల ఎత్తు, 13 అడుగుల వెడల్పు మాత్రమే ఈ సొరంగం త్రవ్వుతున్నారు. అది సక్రమంగా చివరికంటా వెళ్ళితే తర్వాత వైశాల్యం ఎక్కువ చేస్తారు.

ఈ సొరంగంవల్ల మరొక సౌలభ్యం ఉన్నది. ముత్తగూడెంవద్ద అయిదారు వందల అడుగుల లోతు లోయ ఉండటంవల్ల సొరంగం నుంచి నీరు బైట పడగానే సహజ జలపాతమై విద్యుచ్ఛక్తి ఉత్పాదన తేలికవుతుంది.

హైదరాబాద్‌లో చిత్రకళా ప్రదర్శన

ఆధునిక చిత్రకళ అనుక్షణంతన రంగులు మార్చుకొంటూ విచిత్ర రూపాలను సంతరించుకొంటూ సాగిపోతున్న ఈ రోజుల్లో ఆంధ్ర దేశ చిత్రకారులు కూడా దానితోపాటు పరిశ్రమిస్తూ ప్రయోగాలు చేస్తూ ప్రయాణిస్తూనే వున్నారు

ఈరోజు ఆధునిక ఆంధ్ర చిత్రకారులు భారతదేశంలో ఏ యితర ప్రాంతాల చిత్రకారులతో పోల్చినప్పటికి ఎంత మాత్రం వెనక వరసలో లేరని, ఈ మధ్య

శ్రీ మనోహన్ దత్

కళాభవన్‌లో జరిగిన ఆంధ్రప్రదేశ్ లలిత కళ అకాడమీ వారి ఏడవ చిత్రకళాప్రదర్శనంలో ప్రదర్శించిన చిత్రాలలో రుజువు చేసికొన్నారు.

ఈ ప్రదర్శనకు మొత్తం ఆంధ్ర ప్రదేశాంధ్ర చిత్రకారులయిన 72 మంది నుంచి వచ్చిన 232 చిత్ర శిల్పాలనుంచి ప్రదర్శనార్హమయినవిగా 69కళాఖండాలను మొత్తం 47 గురు కళాకారులవి ఎన్నుకొనడం జరిగింది. ప్రదర్శనకు న్యాయ నిర్ణేతలుగా కలకత్తాకు చెందిన శ్రీపరివోష్ సేన్, ఢిల్లీ లలితకళా అకాడమీనుంచి కుమారి జయ అప్పసామి, హైదరాబాద్ సినీ పరిశ్రమకు చెందిన శ్రీ జి. వి. సుబ్బారావు గారలు వ్యవహరించారు.

అకాడమీ చరిత్ర ఆంధ్రదేశ చిత్రకళా చరిత్ర కాకపోయినప్పటికీ, రాష్ట్రస్థాయిలో ఉన్నతమయిన సంస్థగా గతఏడు సంవత్సరాలుగా వ్యవహరిస్తూ, ఎన్నో చిత్రకళా ప్రదర్శనలద్వారా ప్రజల్లో కళావికాసాన్ని కలిగిస్తున్నందువలన, అకాడమీలో ఎన్నో విషయాలలో అభిప్రాయభేదాలు వున్నా ఎందరో చిత్రకారులు తమ చిత్రాలు పంపించి అకాడమీ ప్రదర్శనను పైస్థాయిలో వుంచడానికి ప్రయత్నించారు. అంటే దాదాపుగా ఈ ప్రదర్శన 'ఆధునిక ఆంధ్ర చిత్రకళకు' అద్దం వంటిది.

పైన వ్రాసినది పరిచయం.

ఇక ప్రదర్శనలోని చిత్రాల గురించి చర్చించుదాము.

ప్రదర్శనశాలలో అడుగుపెట్టిన వెంటనే కనుపించేది బంగారు పతకాన్ని పొందిన "మూడు ముఖాలు" అనే కొయ్య శిల్పం. ఈ శిల్పంలో బంగారుపతకాన్ని పొందడం మినహాయించి మరే ప్రత్యేకత లేదని" మేధావులు మొదలుకొని మామూలు మనిషి వరకు కళావిమర్శకుల నుంచి సామాన్య కళాభిమానివరకు ఎంతో బాధతో ఒప్పుకొన్న సత్యం. ప్రదర్శనలో వున్న 69 కళాఖండాలలో నుంచి న్యాయనిర్ణేతలు ఏది వుత్తమ కళాఖండాలను బహుమతుల కర్హమయినవిగా నిర్ణయించారు. బహుమతి పొందిన పదిలోను అత్యుత్తమమయిన దానికి "బంగారు పతకాన్ని" ఇవ్వడం జరిగింది.

ఈ బంగారుపతక నిర్ణయంలో న్యాయనిర్ణేతలు న్యాయాన్ని విసర్జించారా అని పిస్తుంది.

అందుకు మొదటి కారణం, కేవలం సృజనాత్మకమయిన చిత్రాలకు గాని, శిల్పాలకు గాని బహుమతులు యివ్వడం ప్రదర్శన ముఖ్యోద్దేశం. కాని, ఈ "మూడు ముఖాల" శిల్పంలో సృజనాత్మకమయిన దేదీ ఎంత వెతికినా కనిపించదు. అందుకు కారణం ఈ శిల్పం ఒక విచిత్ర ఆకృతిలో ఒంకలు తిరిగి ఏదో ఒక రూపాన్ని కలిగి వున్న చెట్టు వేరో, మరో భాగమో తీసికొని దానికనువుగా కొద్దిగా చెక్కుతూ శిల్పాన్ని తయారుచేయడమే, అంటే ఇక్కడి శిల్పి కేవలం "మీదియం"కు బానిస అయ్యాడన్నమాట. సృజనాత్మకమయిన కళాకారుడెవ్వరూ ఈ పద్ధతికి లోపడరు.

ప్రకృతిలో చిత్ర విచిత్రాలయిన రూపాలెన్నో వుంటాయి. రాళ్ళల్లోను, ఎండిపోయిన కొమ్మల్లోను. వ్రేళ్ళలోను ఇంకా యితరత్రా ఈ రూపాలు చాలా సందర్భాలలో ఎవో ఆకృతులకు చాలా దగ్గర పోలికలు కలిగివుంటాయి. ఈతరహా పదార్థాలను ప్రకృతిలోనుంచి అన్వేషించి కొద్ది మార్పులతో ప్రదర్శించడం "అన్వేషణ" క్రిందకు వస్తుంది. కాని సృజనాత్మకమైన కళాసృష్టి క్రిందకు రాదు. సృజనాత్మకమైన కళకు న్యాయం చేకూర్చాలంటే ఈ తరహా వస్తువులకు ప్రదర్శనా ప్రవేశం కలిగించుటకు మంచిపద్ధతి కాదు. ఇది సృజనాత్మకమైన కళాకారులకు అన్యాయం చేసినట్టే అవుతుంది.

ప్రదర్శనలోవుంచిన 69 చిత్ర, శిల్పాలలోను ఏది బహుమతులను అర్హమైనవిగా నిర్ణయించి ఆ పదింటిలోను ఈ "మూడు ముఖాలు" అనే శిల్పానికి బంగారు పతకాన్ని ఇవ్వడంలో ఈ శిల్పంలో ఆ పదింటిలోను లేని విశేషత ఏదో వుండివుండాలి. అలాంటిదేమీ ఈ శిల్పంలో లేదు.

కేవలం శిల్పికి ప్రకృతిలో లభించిన ఒక విశేషమయిన రూపానికి యాదృచ్ఛికంగా యివ్వబడిన ఒక రూపం మూడు ముఖాలు అనే పేరుచూచి చాలమంది త్రిమూర్తులేమో అనుకొనే అవకాశం వున్నది, వెంటనే మిగతా సగంలో ముక్కు, పుడక వెనకకు పోయిన కొప్పుతో మనం వూహించుకొనే ఆకారం పార్శం, పార్వతి ఎరమేశ్వరుల రెండు ముఖాలకు అనువయిన ఆకృతులయివ్వడం వరకు "శిల్పి" కొంత విజ్ఞత చూపించాడు కాని వెనక భాగంలో పార్వతీదేవి కొప్పులో వచ్చిన ఎత్తయిన భాగాన్ని ఏమి చేయటంలో అర్థమేమీ స్ఫురించదు. మోబైల్" దానికి తోడక ఆంజనేయుడి మూర్తిగా రూపొందించారు. అక్కడే "శిల్పి" మీదియంకు దానిన కావటం ప్రస్ఫుటంగా కనిపిస్తుంది- ముఖం వరకు శివ పార్వతులకు వెనుక ఆంజనేయుడి ముందు భాగం అనిపించిన క్రిందకు దిగాక ఆంజనేయుడి ముఖంవయి పేశివపార్వతుల పృష్ఠభాగం స్పష్టంగా చెక్కడం జరిగింది. ఇది చాల పెద్దలోపం, శిల్పి అసమర్థతకు నిదర్శనంకాదు. అంతేకాక శివుని వయిపు చెయ్యికన్న పార్వతివయిపు చెయ్యి బలంగా చెక్కబడింది. అంతేకాక అది శిల్పం "కంపోజిషనల్ బ్యాలెన్సు"లో నుంచి పూర్తిగా బయటకు పోవడం జరిగింది.

ఈ మూడు రూపాలు మలచడలోను శిల్పి కేవలం తన చతురతనే చూపించాడుగాని ఆ రూపాల మనస్తత్వాల గొప్పదనాన్ని మలిచిన ఆకృతులలో ఎంత మాత్రం చూపించలేకపోయాడు. అంటే ఈ శిల్పంలో శిల్పి హస్తనైపుణ్యం కనిపిస్తుంది కాని అతని మానసికశక్తి లోపిస్తుంది. ఇది శిల్పికి సృజనాత్మక శక్తి లేదనడానికి నిదర్శనం.

అకాడమీ చరిత్రలో బంగారు పతకాన్ని రూపొందిన ప్రథమ "శిల్పం" ఇంత పేలవంగా, అర్థ శూన్యంగా వుండడం, న్యాయనిర్ణేతలకు అకాడమీ నిర్వహణకు సంలోషాన్ని కలిగించవుంటే వుండవచ్చుగాని, ప్రదర్శన తొలినాటినుంచి మలినాటివరకు తిలకించిన అనేక తరగతులకు చెందినవారిని ఎంతమాత్రం సంతృప్తిపరచలేకపోయినది. ఇది విచార సూచకం.

సూర్య ప్రకాశ్ చిత్రకళ

ఇక మిగతా చిత్రాలలో పరిమాణంలోను,రంగుల కలయికలోను చూపరులను ఇట్టే ఆకర్షించుకొన్నది "మొబైల్ - 35,700-ఎ" అన్న శ్రీ సూర్యప్రకాష్ చిత్రం, నైరూప్య చిత్రకళలో ఆంధ్ర దేశపు ఎల్లలు దాటి యావద్భారత దేశంలోను గుర్తింపు పొందిన శ్రీ సూర్యప్రకాష్ గత దశాబ్దపు తన చిత్రకళా చరిత్రలో కేవలం ముందుకే పోతున్నాడా అనే అనుమానం కలుగుతుంది. ఈ చిత్రం చూశాక దొక్కు కార్లలోను, తుక్కు రేకులలోను అందాన్ని చూడడం, చూపించడంలో శ్రీ సూర్యప్రకాష్ తను అనుకొన్నది సాధించగలిగాడు. నైరూప్య చిత్రకళలో చిత్రానికి వున్న విలువ కన్న దానికి పెట్టిన పేరులో చూపరులను తికమకలు చేయడం ఆధునిక చిత్రకారులకు ఒక అలవాటుగా పరిణమించింది "మోబైల్" సీరీస్‌లో 3-5-700 అనే శ్రీ సూర్యప్రకాష్ స్టూడియో నందు పెయింటింగ్‌కు ఇవ్వటంలో అర్థమేమీ స్ఫురించదు. మోబైల్" అనే ఏడుపు మాత్రమే చిత్రానికి సంబంధించినది. తరువాతి సంఖ్య కేవలము అనవసరము అని చిత్రాన్ని అర్థం చేసికోవడానికి ఎంతమాత్రం వుపయోగించదు.

ఈ తరహా నిష్ప్రయోజనకరమయిన నామకరణాల ద్వారా చిత్రకారునికి అపనింగా చేకూరేదేమీలేదు. కేవలం ఒక "స్టయిల్" గాని, లేదా అందులో మరేదో వున్నదనే అభిప్రాయాన్ని చూపరులకు కలిగించడం లాంటిది మినహాయించి,

మైల్" ఎలా వున్నా ఈ చిత్రంలో శ్రీ సూర్యప్రకాష్ రంగుల కలయికలో ఎంతో విశేషమయిన ప్రజ్ఞ చలాయించిన మాట వాస్తవం. భారతీయ చిత్రకారులలో 'కలరిష్టులు' లేవి ఈ రోజుల్లో శ్రీ సూర్యప్రకాష్ తన మోనో క్రోమం రంగుల్లోంచి మళ్ళా రంగుల ప్రపంచంలోకి రావడం ఎంతయినా సంతోషించదగిన విషయం.

ఈ చిత్రానికి ప్రక్కనేవున్న అదే ఇంక్ డ్రాయింగ్ కేవలం పరిమాణంలోనే కాక నాణ్యతలోను, కళాకౌశలంలోను "చిన్నది" గానే వున్నది. "మోబైల్" లాంటి గొప్ప చిత్రాన్ని చిత్రించిన శ్రీ సూర్యప్రకాష్ ఈ తరహా చాకబారు డ్రాయింగ్ ప్రదర్శించకుండా వుండవలసింది.

(సశేషం)

"రిక్లయినింగ్ నూడ్"
—శ్రీ వి. మధుసూదనరావు.

పెత్తందారు

"బదిలీ విద్యానాశాయ"

హిందుస్థాన్ నౌకా నిర్మాణ కేంద్రం వివాద పరిష్కారం

విశాఖపట్టణం, ఆగస్టు 19 — హిందూస్థాన్ నౌకానిర్మాణ కేంద్ర సిబ్బంది సంఘానికి, యాజమాన్యానికి నిన్న జరిగిన చర్చలలో సామరస్యం కుదిరింది.

నిర్మాణకేంద్రంలో మామూలు పరిస్థితి రేటి నుంచి కొనసాగగలదని అనుకుంటున్నారు.

పిడియార్డ్ సిబ్బంది, కార్మికులు ఈనెల ఏడవతేదీ నుంచి సమ్మె చేస్తున్నారు.

డైరెక్టర్లబోర్డు అధ్యక్షులు శ్రీ ఎం. పి. పాట్, మేనేజింగ్ డైరెక్టర్, జిల్లాకలెక్టర్ శ్రీ శివరాం ఈ చర్చలలో పాల్గొన్నారు.

ఒక్క కార్మిక వివాదాల చట్టంలోని నిబంధనల క్రింద మినహా మరి ఏ ఇతర సందర్భాలలోను తమ సమస్యల పరిష్కారానికి కేంద్రం ఉత్పత్తిని దెబ్బతీసే విధంగా ఎటువంటి చర్యలకు పాల్పడమని కార్మికులు హామీ ఇచ్చారు.

యాజమాన్యంవారు కూడా కార్మికులపై జారీచేసిన క్రమశిక్షణ ఉత్తర్వులను ఉపసంహరించారు.

కార్మికులకు సిబ్బందికిగల బాధ్యతలను పాక్షికంగా నిర్వర్తిస్తూ ఒక నెలలోపుగాను, పూర్తిగా మూడు నెలలలోపుగాను వివరించగలమని మేనేజిమెంటువారు హామీఇచ్చారు.

ఏవైనా అభిప్రాయ భేదాలు కలిగితే వాటిని ఒక త్రిసభ్య సంఘానికి నివేదించడం జరుగుతుందని. అందుపై మేనేజిమెంటువారు, సిబ్బంది సంఘం, కార్మిక సంఘం వారు తమ ప్రతినిధులను ఈ త్రిసభ్య సంఘం ఎదుట హాజరు పరచవలెనని, దీనికి ప్రాంతీయకార్మికాధికారి పర్యవేక్షకుడు కార్య నిర్వాహకులుగా వుంటారని తెలు

3400 కిలోమీటర్ల మీటర్ గేజ్ బ్రాడ్ గేజ్ గా మార్పు

120 కోట్లు ఖర్చుకాగల పథకానికి ప్లానింగ్ కమిషన్ సమ్మతించినట్టు శ్రీ పూనచా వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 19 —

క్రొత్త రైలు మార్గాల నిర్మాణానికి, 3400 కిలోమీటర్ల మీటర్ గేజ్‌ని బ్రాడ్‌గేజ్‌గా మార్చడానికి రైల్వే మంత్రిత్వశాఖ రూపొందించిన పథకాన్ని ప్లానింగ్ కమిషన్ పరిశీలిస్తున్నదని, ఈ పథకానికి 120 కోట్లకుపైగా ఖర్చు కాగలదని రైల్వే మంత్రి శ్రీ సి. ఎం. పూనచా నేడు లోకసభలో వెల్లడించారు.

ఉత్తరదినుంచి దక్షిణాదికి, పశ్చిమం నుంచి తూర్పుకు సరకు రవాణా ఎట్టి అవరోధం లేకుండా జరగడానికి వీలుగా ఈ పథకాన్ని రూపొందించినట్టు ఆయన వివరించారు.

ఈ ఏడాది 2.70 లక్షలు ఖర్చుకాగల అనుబంధపు పద్దుల పై చర్చకు సమాధానమిస్తూ ఆయన పై విధంగా అన్నారు. ఈ పద్దులలో రైల్వే మంత్రిత్వశాఖ చేపట్టిన కొత్త కట్టడాలు, కోర్టు తీర్పుల వల్ల అదనంగా కాగల వ్యయంకూడా ఈ పద్దులలో వున్నది. ఈ అనుబంధపు పద్దులను సభవారు ఆమోదించారు.

రైలు రవాణా రేట్లను పునఃపరిశీలించాలని తమ మంత్రిత్వశాఖ యోచిస్తున్నదని కూడా శ్రీ పూనచా అన్నారు.

సరకు రవాణా రేట్ల వ్యవస్థను సవరించవలసిన సమయం ఆసన్నమైనట్టు తమ మంత్రిత్వశాఖ భావించినదని ఆయన అన్నారు.

రైల్వే ప్రమాదాలు పెరిగినవన్న విమర్శలను ఆయన ఖండించారు.

రైలు డీకొనడానికి సంబంధించిన ప్రమాదాలు తప్ప, మిగిలిన ప్రమాదాలు తగ్గినవని, ఇవి లోగడకంటె చాలా తక్కువగా వున్నవని ఆయన అన్నారు.

రైల్వే పరిపాలనను కేవలం విమర్శించడం మాత్రమే కాక, దుర్భిక్షం, వరదలకు గురియైన ప్రాంతాలలో రైల్వే శాఖ నిర్వహిస్తున్న మహత్తరమైన పాత్రను ప్రశంసించాలని సభ్యులకు మంత్రి విజ్ఞప్తి చేశారు.

లోగడ రైళ్ళద్వారా రవాణా అవుతున్న సరకు ఇప్పుడు చాలా వరకు రోడ్డు రవాణాకు మళ్ళినట్టు శ్రీ పూనచా అంగీకరించారు. అత్యవసర వస్తువులను రైళ్ళు తక్కువ రేట్లకు రవాణా చేయవలసి వస్తున్నదని ఆయన అన్నారు.

రైళ్ళు కూడా రోడ్డు రవాణా వలె కేవలం వాణిజ్య ప్రాతిపదిక పై పనిచేస్తే రైళ్ళుకూడా ఇచ్చితంగా లాభాలను గడించగలవని శ్రీ పూనచా చెప్పారు.

కార్మికుల సమస్యలను గురించి ప్రస్తావిస్తూ, రైల్వేలలో 170 రకాల కార్మికులు కలరని, ఈ సెక్షనల్ సంఘాలన్నింటినీ గుర్తించడం సాధ్యపడదని శ్రీ పూనచా అన్నారు.

పాకిస్తాన్‌తో నిర్యుద్ధ సంధి

ఒడంబడడం అసమంజసమని శ్రీ మథోక్ వ్యాఖ్య

న్యూఢిల్లీ, ఆగస్టు 19— పాకిస్తాన్‌తో మనకు గల పూర్వ అనుభవాల దృష్ట్యా నేడు పాకిస్తాన్‌తో నిర్యుద్ధ సంధిపై సంతకం చేయడానికి ప్రధాని ఉద్యుక్తులు కారాదని జనసంఘనాయకులు శ్రీ బలరాజ్ మథోక్ నేడొక విలేకరుల సమావేశంలో అభిప్రాయపడ్డారు.

నడేవడే నిర్యుద్ధసంధి ప్రస్తావనలు తేవడంవలన దౌత్యస్థాయిలో విజయం అటుంచి మనలను మనమే చులకన చేసుకుంటున్నామని ఆయన అన్నారు.

గతంలో మనం ఇటువంటి ప్రతిపాదనలు ఎప్పుడు చేసినా పాకిస్తాన్ వాటిని తిప్పికొట్టింది, అంటే మన నాయకత్వంలో 'శూన్యత'ను విరూపిస్తున్నదన్నమాట" అని విమర్శించాడు.

మేధావంతమైన జాతీయ ప్రభుత్వంలో విజాతీయాభిమానాలు గల కమ్యూనిస్టు, ముస్లిలీగ్ వర్గాలు కుంగా వుండాలని ఆయన సూచించారు.

సూరత్‌లో నాటు సారా త్రాగిన సంఘటన

మృతుల సంఖ్య 18 కి పెరుగుదల

సూరత్, ఆగస్టు 18— విషం కలిసిన నాటు సారా సేవించడం మరణించినవారి సంఖ్య నేడు 18 మందికి పెరిగింది చనిపోయిన వారిలో స్త్రీలుకూడా వున్నారు.

మృతుల వయస్సు 20 నుంచి 60 ఏండ్ల వరకు వున్నది.

"జన్మాష్టమి" ఉత్సవాల సందర్భంగా మొన్న శుక్రవారంనాడు వీరందరు నాటు సారాను సేవించడం జరిగింది.

ఐసెన్ హోవర్ ఆరోగ్య పరిస్థితి

మరింతగా క్షీణించినట్టు డాక్టర్ల ప్రకటన

వాషింగ్టన్, ఆగస్టు 18— శుక్రవారం నాడు ఏడవ వ్యాయం గుండెపోటువచ్చిన అమెరికన్ మాజీ ప్రెసిడెంట్ ఐసెన్ హోవర్ ఆరోగ్య పరిస్థితి నేటిరాత్రి మరింతగా క్షీణించినట్టు డాక్టర్లు ప్రకటించారు.

ఆయన ఆరోగ్య పరిస్థితి దిగజారినట్టు ఆందోళనకరంగా వున్నట్టు డాక్టర్లు నేడొక ప్రకటనలో వివరించారు.

దక్షిణ వియత్నాంలో తిరిగి పెద్ద ఎత్తున గెరిల్లాల దాడులు

123 మంది కమ్యూనిస్టుల మృతి

సైగాన్, ఆగస్టు 18— దక్షిణ వియత్నాంలో వివిధ ప్రాంతాలలో ఉత్తర వియత్నాం, వియత్కాంగ్ దళాలవారు పదునగా దాడులు ప్రారంభించారు.

ఈ దాడులు ప్రధానంగా కంబోడియా, లావోస్ సరిహద్దులలో జరిగినవి. గెరిల్లాలు మోర్టార్లు, రాకెట్లు వినియోగించారు.

తొలి పోరాటంలో కనీసం 123 మంది గెరిల్లాలు మరణించినట్టు అమెరికా సైనికాధికారి చెప్పారు.

వియత్నాం యుద్ధంలో ఏర్పడిన ప్రశాంతత ముగిసింది కాని, ఇది కొత్త దాడి అవునో కాదో అప్పుడే చెప్పలేమని సైనిక ప్రతినిధి చెప్పారు.

అమెరికన్, సైగాన్ సైనిక స్థావరాలపై ఈ దాడులు జరిగినవి.

యు. పి. ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థుల నిర్ణయం

రద్దుచేయబడిన శాసనసభలోని సభ్యులందరికి తిరిగి టిక్కెట్టు లభించగలదట

లక్నో ఆగస్టు 18— ఉత్తరప్రదేశ్‌లో జరగనున్న మధ్యంతరం ఎన్నికలలో రద్దు చేసబడిన శాసనసభలో వున్న కాంగ్రెసుపార్టీ సభ్యులందరికీ తిరిగి పార్టీ టిక్కెట్లు లభించగలవని పి. సి. సి. అధ్యక్షురాలు శ్రీ కమలాపతి త్రిపాఠి నేడిక్కడ చెప్పారు.

గత ఎన్నికలలో కొద్ది ఓట్ల తేడాతో ఓడిపోయిన అభ్యర్థులకుకూడా తిరిగి టిక్కెట్లు లభించగలవని ఆయన అన్నారు.

425 స్థానాలకు పార్టీ అభ్యర్థుల నిర్ణయం సెప్టెంబర్ రెండవవారం తర్వాత ప్రారంభం కాగలదని ఆయన తెలియజేశారు.

యువకులకు కూడా తగిన ప్రాతినిధ్యం వుంటుందని శ్రీ త్రిపాఠి చెప్పారు.

ప్రస్తుతం రాష్ట్ర కాంగ్రెసు నాయకులలో ఎట్టి విభేదాలు లేవని ఆయన స్పష్టం చేశారు.

నైట్ క్లబ్‌లు

మద్రాసు రాష్ట్రంలో అనుమతించబోమని శ్రీ అన్నాదురై స్పష్టీకరణ

మద్రాసు, ఆగస్టు 19— విదేశయాత్రికులను ఆకర్షించేందుకుగాను మద్రాసు రాష్ట్రంలో నైట్ క్లబ్బులను రాష్ట్రప్రభుత్వం అనుమతించదని మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ అన్నాదురై నేడు శాసనసభలో తెలియజేశారు.

అయితే ఇటువంటి ప్రమత్నానికి అనుకూల్యం ఇచ్చిన కేంద్ర మంత్రి ఎవరో తెలుసునని ఆయన అన్నారు.

మద్రాసు నగరంలోని కొన్ని పెద్ద హోటళ్ళలో అర్థ దిగంబర నృత్యాలు నిర్వహించడానికి అనుమతి ఇవ్వబడింది, అయితే అక్కడ ఎటువంటి "నృత్యాలు" జరుగుతూ వుంటాయో మాత్రం తనకు వ్యక్తిగతంగా తెలియదని ఆయనఅన్నారు.

గత సంవత్సరం తిరుచ్చిలో అసభ్యకరమైన నృత్యాలు చేసినందుకు ఇద్దరు స్త్రీలను పోలీసులు అరెస్టుచేశారని, శ్రీ అన్నాదురై అన్నారు.

నాగార్జునసాగర్ ఎడమకాల్వ త్రవ్వకం

కేంద్రమంత్రులకు పాలేరు ప్రాజెక్టు ఆయకట్టుదారుల విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

కోదాడు, ఆగస్టు 18— పాలేరు ప్రాజెక్టులో కలపడానికి వీలుగా సాగర్ ఎడమ కాల్వను 74/4 మైలునుంచి 85 వ మైలు వరకు త్వరగా త్రవ్వించాలని పాలేరు ప్రాజెక్టు ఆయకట్టుదారులు కేంద్ర ఇరిగేషన్ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావుకు, ఆహార వ్యవసాయ మంత్రి శ్రీ జగజీవన్ రామ్‌కు గట్టిగా విజ్ఞప్తిచేశారు.

ఈ కాల్వకమాలవల్ల పాలేరు ప్రాజెక్టు కింద ఇచ్చితంగా నీటి సరఫరా హామీ లభించగలదని, పాలేరు ప్రాజెక్టు కర్షక సమ్మేళన్ అధ్యక్షుడు శ్రీ ఎ. సత్యనారాయణ విన్న కేంద్ర మంత్రులను, రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర రెవిన్యూ మంత్రి, ఇరిగేషన్ మంత్రికి సమర్పించిన మెమొరాండంలో విజ్ఞప్తిచేశారు.

ఈ సంవత్సరం తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు ఏర్పడిన దృష్ట్యా పాలేరు ప్రాంతాన్ని జిల్లా ప్రాంతంగా ప్రకటించాలని రెవిన్యూ మంత్రికి అడుగు విజ్ఞప్తిచేశారు.

దేశంలో ఇళ్ళ కొరత

ఏడాదికి పది లక్షల చొప్పున పెరుగుతున్నదట

న్యూఢిల్లీ, ఆగస్టు 18— దేశంలో ఇళ్ళ కొరత సంవత్సరానికి పది లక్షల చొప్పున పెరుగుతున్నది.

1961 జనాభా లెక్కల ప్రకారం దేశంలో 741 లక్షల ఇళ్ళ కొరత వున్నది. ప్రస్తుతం ఈ కొరత 814 లక్షలకు పెరిగినట్టు అధికార అంచనాలవల్ల తెలుస్తున్నది.

ఇళ్ళ కొరత తీర్చడానికి మొత్తం 30 వేల కోట్ల రూపాయలు వ్యయపరచవలసి వుంటుంది. అంటే ఇది చతుర్థ ప్రణాళిక పెట్టుబడి కంటె ఒకటన్నర రెట్లు ఎక్కువ.

గత మూడు ప్రణాళికలలో గృహ నిర్మాణానికి ప్రభుత్వ పెట్టుబడి తగ్గుతూ వచ్చింది. మొదట పంచవర్ష ప్రణాళికలో ప్రభుత్వ రంగంలోని మొత్తం పెట్టుబడి నూటికి 16 వంతులు గృహ నిర్మాణానికి కేటాయించగా, ద్వితీయ ప్రణాళికలో ఎనిమిది శాతం, తృతీయ ప్రణాళికలో ఏడు శాతం కేటాయించారు. చతుర్థప్రణాళిక ముసాయిదాలో నూటికి అయిదువంతుకంటె కూడా తక్కువగా వున్నదని అధికారులు వివరించారు.

కర్నూలుజిల్లా గ్రామంలో ఒక వ్యక్తి హత్య

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 18— కర్నూలు జిల్లా కుందలనూర్ గ్రామానికి చెందిన మధ్య వయస్కుడు శ్రీ వీరన్న గౌడ్ మొన్న శుక్రవారంనాడు తన ఇంటికి తిరిగి వస్తుండగా కర్రలు, అయుధాలు ధరించిన ఎనిమిది మంది వ్యక్తులు అతనిపై దాడి చేసి హత్య చేసినట్టు తెలుస్తున్నది.

లోగడ వున్న విరోధమే ఈ హత్యకు కారణంగా ఇక్కడకు అందిన అధికార సమాచారం బట్టి తెలుస్తున్నది.

"సాంఘిక విప్లవానికి ఉన్నతవర్గాల తోడ్పాటు అవసరం"

హైదరాబాద్‌లో జరిగిన గౌతు లచ్చన్న షష్టిపూర్తి సభలో పలువురు సూచన

శ్రీ లచ్చన్న ప్రజల ఆదరాభిమానాలను చూరగొన్న ప్రముఖ కార్యకర్త అని శ్రీ జగ్‌జీవన్‌రామ్ ప్రశంస

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఆగస్టు 18—

వెనుకబడిన కులాలకు, హరిజనులకు, గిరిజనులకు సమాజంలో న్యాయం చేకూరగలదని, ఆర్థిక విప్లవం మాత్రమేకాక సాంఘిక విప్లవం కూడా జరగాలని, ఇందుకు ఉన్నత వర్గాలవారు తోడ్పడాలని నేడిక్కడ జరిగిన శ్రీ గౌతు లచ్చన్న షష్టిపూర్తి ఉత్సవం సందర్భంగా జరిగిన సభలో పలువురు సూచించారు.

సభను కేంద్రమంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ ప్రారంభిస్తూ సర్దార్ గౌతు లచ్చన్న సామాన్యుడు కాదని, ప్రజాదరణ పొందిన ప్రముఖ కార్యకర్తఅని కొనియాడారు.



శ్రీ గౌతు లచ్చన్న

ప్రకాశం హాలులో జరిగిన సభకు రాష్ట్ర మంత్రి శ్రీ అరిగే రామస్వామి అధ్యక్షత వహించారు.

శ్రీ జగ్‌జీవన్‌రామ్ తన ప్రసంగంలో వెనుకబడిన కులాల, హరిజనుల, గిరిజనులకు న్యాయం చేకూర్చాలని, వారికి ఆర్థిక విప్లవం మాత్రమేగాక సాంఘిక విప్లవం కూడా జరగాలని, ఇందుకు ఉన్నత వర్గాల వారి తోడ్పాటు అవసరమని ఆయన అన్నారు.

సాంఘిక విప్లవం తీసుకొనిరావలసిన బాధ్యత ఈ సమాజంలో ఉన్నత వర్గాల వారిపై కలదని ఆయన అన్నారు.

శ్రీ గౌతు లచ్చన్న సామాన్యుడుకాదని ప్రజాదరణ పొందిన ప్రముఖ కార్యకర్త అని, నిర్దిష్టమైన ధ్యేయంతో జీవితాన్ని గడుపుతున్న వ్యక్తి అని, ఆయన నిజంగా సర్దార్ అని శ్రీ జగ్‌జీవన్‌రామ్ కొనియాడారు.

ముఖ్యమంత్రి ప్రసంగం

ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ప్రసంగిస్తూ, సాంఘిక విప్లవానికికాని, మరే మార్పుకుకాని దౌర్జన్య పద్ధతులను అవలంబించరాదని అన్నారు.

ఆర్థిక విప్లవం తీసుకొనిరావడానికి ఉన్నతమకాలు, వర్గాలమధ్య, వెనుకబడిన జాతులమధ్య సమన్వయభావం పెంపొందించాలికాని వైషమ్యాలను రెచ్చగొట్టరాదని ఆయన అన్నారు.

తరతరాలుగా వచ్చిన సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించుకుంటూ సామరస్య ధోరణిలో సాంఘిక విప్లవాన్ని తీసుకురావాలని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

ప్రజాస్వామ్యాన్ని పటిష్టం చేయడంలో పేదవారు, ఇతర దళిత జాతులవారు ప్రముఖ పాత్ర వహిస్తారని కేంద్ర మంత్రి శ్రీ జగజీవన్‌రామ్ తమ ప్రసంగంలో వివరించారు.

కొన్ని రాజకీయ పార్టీల బాధ్యతారహిత పైఖరిని శ్రీ జగ్‌జీవన్‌రామ్ విమర్శించారు, బలమైన ప్రతిపక్షం ప్రజాస్వామ్యం సక్రమంగా పనిచేయడానికి దోహదం చేయగలదని ఆయన అన్నారు.

దేశంలో సాంఘిక ఆర్థిక విప్లవం రావాలనే ఆవశ్యకతను ఆయన పునరుద్ఘాటించారు, వివిధ దేశాలు రాజకీయ, ఆర్థిక విప్లవాలను చవిచూడాయని, కాని ఇండియాలో సాంఘిక, ఆర్థిక విప్లవం అవసరమని శ్రీ జగ్‌జీవన్‌రామ్ ఉద్ఘాటించారు. ఈ దేశంలోని దళితజాతులవారి సమస్యలకు, కేవలం ఆర్థిక విప్లవం ఒక్కటే పరిష్కారం కాజాలదని ఆయన స్పష్టం చేశారు. ఇప్పుడిప్పుడే ఈ విప్లవం ప్రారంభమైనదని, స్వార్థపర వర్గాలు ఇప్పటికే దీనిని చవి చూస్తున్నవని ఆయన అన్నారు.

శ్రీ లచ్చన్న ప్రజలమనిషి అని, ప్రజల స్థితిగతులనుమెరుగుపరచడానికి శ్రీ లచ్చన్న ఎల్లప్పుడు కృషి చేస్తారని శ్రీ జగ్ జీవన్ రామ్ ప్రశంసించారు.

ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, ప్రొఫెసర్ ఎన్. జి. రంగాలు కూడా ఈ ఉత్సవ సభకు హాజరయ్యారు.

ఆచార్య రంగా ప్రశంస

ఆచార్య రంగా ప్రసంగిస్తూ, శ్రీ గౌతు లచ్చన్న గుణగణాలను ప్రశంసించారు.

ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల గిరిజనుల పట్ల అత్యాచారాలు జరిగిన సంఘటనలు ఆంధ్రప్రదేశ్‌కు తలవంపులు తెచ్చినట్టు ఆయన పేర్కొన్నారు.

దేశోద్ధారకులవి సమయంలో ఆంధ్రదేశంలో సహపంక్తి భోజనాలు జరిగాయని, అట్టి ఖ్యాతి ఆంధ్రకే దక్కినదని, అయితే, ఇటీవల హరిజనులపట్ల జరిగిన సంఘటనలు రాష్ట్రానికి అపఖ్యాతిని తెచ్చాయని ఆయన అన్నారు.

తరతరాలుగా తక్కువ కులాలవారిని అణగద్రొక్కడమే కాకుండా అణగద్రొక్కబడడానికి తాము అర్హులనే భావం కూడా వారిలో కలుగజేయడం జరుగుతున్నదని ఆయన విచారం వ్యక్తంచేశారు.

ఇటువంటి పరిస్థితులలో నూతన సమాజాన్ని సృష్టించడానికి తీవ్ర యత్నాలు జరగాలని ఆయన ఉద్బోధించారు.

శ్రీ గౌతు లచ్చన్న తమకు జరిగిన సన్మానానికి సమాధానమిస్తూ, గాంధీజీ కలలుకన్న సమాజం ఆవరణలోకి రానే లేదని, కుల, మత, వర్గాలు లేవు అంటూనే కుల, మత తత్వాన్ని రాజకీయనాయకులు ప్రోత్సహిస్తున్నారని అన్నారు.

అయిదేళ్ల బాలికకు గుండెమార్పిడి

బోస్టన్ ఎక్సాస్, ఆగస్టు 18— ఎక్సాస్ ఆసుపత్రిలో నేడు ప్రప్రథమంగా అయిదేళ్ళ వయసుగల మేరీలాండ్ బాలికకు గుండె మార్పిడి శస్త్ర చికిత్సను చేశారు.

ఈ బాలికపేరు మేరియా గియువారిస్ ఎక్సాస్ బాలం ఆసుపత్రిలో ఈ మెకు గుండె మార్పిడి శస్త్ర చికిత్సకు గంట 45 నిమిషాల కాలం పట్టింది.

ఈ బాలిక ఆరోగ్యం సంతృప్తికరంగా వున్నట్టు డాక్టర్లు ప్రకటించారు.

11 ఏండ్ల వయసుగల జేమ్స్ డడ్లీ హ్యారన్ అనే బాలుని గుండెను ఈమెకు అమర్చారు.

సర్దార్ స్వర్ణసింగ్ జన్మదినోత్సవం

త్రివిధ బలాల అధినేతల శుభాకాంక్షలు

న్యూఢిల్లీ, ఆగస్టు 18— రక్షణమంత్రి సర్దార్ స్వర్ణసింగ్ జన్మదినోత్సవం సందర్భంలో త్రివిధ దళాల ప్రధానాధికారులు సందేశాలు పంపారు.

సైనిక ప్రధానాధికారి జనరల్ పి. పి. కుమార్ మంగళం తన సందేశంలో క్రింది విధంగా పేర్కొన్నారు.

"మీ జన్మదినోత్సవం సందర్భంలో సైన్యం తరఫున మీకు శుభాకాంక్షలు తెలుపుతున్నాము."

నౌకాదళం ప్రధానాధికారి అడ్మిరల్ ఎం. కె. చటర్జీ, వైమానిక సిబ్బంది ప్రధానాధికారి ఎయిర్ చీఫ్ మార్షల్ అర్జన్ సింగ్‌లు కూడా శుభాకాంక్ష సందేశాలు పంపారు.

కంచికచర్ల కేసు:

ప్రాసిక్యూషన్ వాదన సమాప్తి: 24 న తీర్పు

ముద్దాయిల తరఫు వాదనలు పరస్పర విరుద్ధంగా వున్నవని శ్రీ బ్రహ్మయ్య వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) బందరు, ఆగస్టు 18—

కంచికచర్ల హరిజన బాలుని సజీవ దహనకాండ కేసు విచారణ నేడు కృష్ణా సెషన్సు కోర్టులో ముగిసింది. తీర్పును 24 వ తేదీకి వాయిదా వేశారు.

చనిపోయిన కోటేశ్వరుకు సంబంధించిన కంచికచర్ల పోలీసుస్టేషన్ రైటర్ రికార్డు చేసిన మొదటి స్టేట్‌మెంటు, నందిగామ మున్సిఫ్ మేజిస్ట్రేటు రికార్డుచేసిన మరణ వాఙ్మూలాల విషయమై ముద్దాయి తరఫు న్యాయవాదులు రెండు పరస్పర విరుద్ధమైన వాదనలు చేసినట్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ జి. వి. బ్రహ్మయ్య నాయుడు వాదించారు.

హైదరాబాద్ ఫింగర్ ప్రింట్ బ్యూరో డైరెక్టర్ తమ సాక్ష్యంలో, మొదటి ఇన్వెస్టిగేషన్ రిపోర్టుపై వున్న వేలు ముద్ర వున్నదని, అందువల్ల పోల్చి చూడడానికి అర్హమైనదికాదని పేర్కొనగా, వేలిముద్రల నిపుణుడు పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ క్రింది అధికారి అయినందున, ప్రాసిక్యూషన్‌కు అనుకూలంగా తన అభిప్రాయాన్ని ఇచ్చాడన్న ముద్దాయి తరఫు న్యాయవాది వాదన సరికాదని అన్నారు.

వేలిముద్రల నిపుణుని అభిప్రాయం గురించి శ్రీ బ్రహ్మయ్య నాయుడు విపులీకరించారు.

జులై 29 వ తేదీన ఈ కేసు విచారణ ప్రారంభమైంది, మొత్తం 44 మంది ప్రాసిక్యూషన్ సాక్షులలో 31 మందిని పరీక్షించడం జరిగింది, 13 మందిని వదిలివేశారు. ముద్దాయి తరఫు సాక్షులుగా ఇద్దరిని మాత్రమే పరీక్షించడం జరిగింది.

నేటి సాయంత్రం ఆరున్నర గంటలకు వాదనలు పూర్తయిన విమ్మట, తీర్పును 24 వ తేదీకి జడ్జి వాయిదావేశారు.

మద్రాసు - విజయవాడ మధ్య మైక్రోవేవ్ రేడియో సౌకర్యం

సెప్టెంబర్‌నుంచి ప్రారంభం కాగలదని అధికారి వెల్లడి

మధురై, ఆగస్టు 18— ముఖ్యమైన రైలుమార్గాలలో పదివేల కిలోమీటర్ల ప్రాంతంలో అనేక ఛానల్స్‌లో మైక్రోవేవ్ రేడియో టెలీకమ్యూనికేషన్ సౌకర్యాలు ఏర్పాటు జరుగుతున్నదని, ఈ సౌకర్యాలలో మద్రాసును విజయవాడతో కలిపే కార్యక్రమం పూర్తిఅయినదని. ఈ కొత్త సౌకర్యం వచ్చే సెప్టెంబర్ నుంచి ప్రారంభంకాగలదని దక్షిణ రైల్వే మధురై డివిజన్ సూపరింటెండెంట్ శ్రీ ఎస్. జి. రామన్ విన్న ఇక్కడ తెలిపారు.

మధురై లయన్స్ క్లబ్‌లో ప్రసంగిస్తూ, రైల్వేల అధునికీకరణకు భారత రైల్వేలు ఇటీవల చేపట్టిన కార్యక్రమంలో మైక్రోవేవ్ రేడియో సంబంధం ఒకటని, శ్రీ ఎస్. జి. రామన్ ఈ విషయాన్ని తెలిపారు.

పంజాబులో రాజకీయ సుస్థిరత

చుట్టుపక్కల ఎన్నికల నిర్వహణ వల్ల ఏర్పడగలదని సూచన

చండీఘర్, ఆగస్టు 18—కాంగ్రెసు పార్టీ, ఇతర సైనారిటీ పార్టీల పొత్తులో ఏర్పడిన పంజాబ్‌లో సంయుక్తవర్గాన్ని ఏర్పాటు చేసినసమయంలో, ప్రభుత్వ పరిపాలనా వ్యవహారాలు పార్టీలుమార్చినందువల్ల, ఇతర అవకాశవాదుల చేరికలో పుంజుకగలదని పీపుల్స్ యునైటెడ్ ఫ్రంట్‌కు చెందిన అయిదుగురు ప్రముఖ సభ్యులు నేడొక ప్రకటనలో హెచ్చరించారు.

ఈ అవకాశవాదుల చర్యలవల్ల రాష్ట్రంలో తిరిగి ఒక విధమైన అస్థిరత ఏర్పడగలదని వారా సంయుక్త ప్రకటనలో వివరించారు.

పంజాబ్‌లో ఏర్పడిన ప్రస్తుత రాజకీయ అస్థిరతను, అసెంబ్లీని రద్దుచేసి, మధ్యంతరం ఎన్నికలను జరపడం ఒక్కటే మార్గమని యునైటెడ్ ఫ్రంట్ సమన్వయ సంఘం చైర్మన్ శ్రీ బల్వంత్‌సింగ్, గుర్నామ్‌సింగ్, దాలారామ్, సత్నాంసింగ్ బాత్వా, గుదబరన్ సింగ్‌లు వివరించారు.

నిరుపేదలకు ఇచ్చిన పోరంబోకు, బంజరు భూములు

సూర్యాపేట ప్రాంతంలో ఇప్పటికీ భూస్వాముల అధీనంలో వున్న స్థితి

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

కోదాడు, ఆగస్టు 19— సూర్యాపేట ప్రాంతంలో భూమిలేని నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం దాదాపాలం క్రితం కేటాయించిన పోరంబోకు, బంజరు భూములు ఇప్పటికీ భూస్వాములు, దేశముఖ్‌లు, ఇతర పలుకుబడి గలిగిన వ్యక్తుల అధీనంలోనే వున్నవి.

సూర్యాపేట చెందిన భారతీయ దళిత జాతుల లీగ్ నిన్న ఈ విషయాన్ని వెల్లడించింది. కేంద్ర ఆహార మంత్రి శ్రీ జగ్ జీవన్‌రామ్ నిన్న రాత్రి భారతీయ దళిత జాతుల లీగ్ ఒక మెమొరాండాన్ని కూడా సమర్పించింది.

ఈ భూముల నుంచి వారిని ఖాళీ చేయించడానికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైనట్టు ఆ మెమొరాండంలో ఆరోపించడం జరిగింది.

గత 20 సంవత్సరాలనుంచి హరిజనులు, దళితజాతులవారు సాగుబడిచేస్తున్న బంజరు భూములు, ఇప్పుడు సారవంతంగా మారే ఉప్పటికి వాటిని మార్కెట్ విలువకు రేటును నిర్ణయించడానికి ముందుకువచ్చిన దనికూడా ఆ మెమొరాండంలో ఆరోపించారు. కేంద్ర మంత్రి తన పలుకుబడిన వినియోగించి ఈ భూముల విలువ లేకుండా పట్టాలను మంజూరుచేయించవలసిందిగా వారు విజ్ఞప్తిచేశారు.

పంచాయతీ రాజ్ సంస్థల అధ్యాయిషీ నుంచి సాంఘిక సంక్షేమ శాఖను తొలగించాలని కూడా వారు కోరారు.

'స్పీకర్, ఛైర్మన్ ఒక పార్టీ సభ్యులుగా వుండవచ్చు'

అయితే సభాకార్యక్రమాలను నిష్పాక్షికంగా నిర్వహించాలని శ్రీ పి. రంగారెడ్డి వివరణ

హైదరాబాద్, ఆగస్టు 18—

సభా కార్యకలాపాల నిర్వహణలో నిష్పాక్షికంగా వున్నంతవరకు శాసనసభ స్పీకర్లు, లెజిస్లేటివ్ కౌన్సిల్ అధ్యక్షులు ఒక రాజకీయ పార్టీలో సభ్యుడుగా కొనసాగినందువల్ల తప్పేమీ లేదని రాష్ట్ర లెజిస్లేటివ్ కౌన్సిల్ ఛైర్మన్ శ్రీ పిడతల రంగారెడ్డి నేడిక్కడ ఉద్ఘాటించారు.

కౌన్సిల్ సమావేశం లేని సమయంలో ఒకపార్టీ కార్యక్రమాన్ని తాను చేపట్టడం తప్పు ఏ విధంగా కాగలదని శ్రీ రంగారెడ్డి ప్రశ్నించారు.

సంవత్సరంలో 50 రోజులు కౌన్సిల్ సమావేశం జరుగుతుందని, తక్కిన రోజులలో ఎవరైనా ప్రయోజన కరమైన పనులను చేపట్టవచ్చునని ఆయన అన్నారు.

కౌన్సిల్ ఛైర్మన్‌గా ఇటీవల ఎన్నికైన సందర్భంగా, తనను సన్మానించడానికి ఏర్పాటైన సభలో ప్రసంగిస్తూ శ్రీ పిడతల రంగారెడ్డి పై విధంగా అన్నారు.

లోకసభ స్పీకర్ సంప్రదాయాన్ని అనుసరించి రాజకీయ పార్టీలో సభ్యత్వానికి రాజీనామా చేయవలసిందిగా జన సంఘం, ఇండిపెండెంటు సభ్యులు చేసిన సూచనలపై వ్యాఖ్యానిస్తూ ఆయన పై విధంగా అన్నారు.

ఈ సభకు అధ్యక్షత వహించిన ముఖ్యమంత్రి మాట్లాడుతూ స్పీకర్ పార్టీనుంచి రాజీనామా చేయాలన్న సూచనలో తాను ఏకీభవించడంలేదని అన్నారు.

స్పీకర్ లేదా ఛైర్మన్ పదవిని స్వీకరించిన తర్వాత రాజకీయాల నుంచి శాశ్వతంగా విరమిస్తే అది చేరే సమస్య అని, అంతేకాని పార్టీనుంచి రాజీనామా చేసి, రాజకీయాలలో వున్నందువల్ల ఉపయోగం వుండదోదిని ఆయన అన్నారు.

ప్రభుత్వ విధానాలను రూపొందించడంలో స్పీకర్ కొత్యం వుంటుందని, ఆయన దాక్షత్య తేవలం సభా కార్యక్రమాలను నిర్వహించడమేనని ఆయన చెప్పారు. ఈ సందర్భంలో స్పీకర్ అధికారాలపై సుప్రీంకోర్టు తీర్పును ముఖ్యమంత్రి ఉదహరించారు.

లిమాయే ఆరోపణలను మురార్జీ తిరస్కృతి

(1 వ పేజీ తరువాయి)

తన ప్రజా జీవితంకాని, పార్లమెంటరీ జీవితంకాని అందరికీ సువిదితమైదేనని శ్రీ దేశాయ్ అన్నారు.

ఒక కాంగ్రెసు వాదిగా, ప్రముఖ వ్యక్తిగా, మంత్రిగా తన బాధ్యతలు, విధుల నిర్వహణలో ప్రజా విమర్శకు తాను కొద్దిగానైనా బాధపడలేదని శ్రీ మురార్జీ వివరించారు.

తన నిజాయితీ అందరికీ తెలిసినదేనని, బాధ్యతలను మనస్సాక్షిగా, సక్రమంగా నిర్వహిస్తున్నానని, ఉన్నత పార్లమెంటరీ సంప్రదాయాలను కాపాడడంలో వెనుదీయబోనని శ్రీ మురార్జీ స్పష్టం చేశారు.

నీతి, నిజాయితీకి భంగకరంగా తానెప్పుడు వ్యవహరించలేదని, కనీసం తన కుటుంబ సభ్యులుకూడా అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తే తాను సహించి వూరుకోనబోనని ఆయన అన్నారు.

నిజాయితీలతో సంబంధంలేకుండా హక్కుల తీర్మానాలను లేవనెత్తడం ప్రజాస్వామ్యానికే దుర్దశ అని శ్రీ మురార్జీ పేర్కొన్నారు.

సభా సంప్రదాయాలకు అనుగుణంగా ఈ విషయంలో వ్యవహరించవలసిందిగా సభకు ఆయన విజ్ఞప్తి చేశారు.

తన కుమారుడు శ్రీ కాంతిలాల్ దేశాయ్ 1964 ఆగస్టులో అయిను కంపెనీల నుంచి రాజీనామా చేశారని. 1964 డిసెంబరులో మరొక కంపెనీకి, 1966 సెప్టెంబర్‌లో ఒక కంపెనీకి, 1967 జనవరిలో మరొక కంపెనీకి రాజీనామా చేశారని శ్

"దుర్భిక్షం నివారణకు ప్రభుత్వం కృషితోపాటు ప్రజలు కూడా ఇతోధికంగా సహకరించాలి"

కర్నూలు జిల్లాలో అనావృష్టి పరిస్థితులద్దష్ట్యా విజ్ఞప్తి

రైతాంగాన్ని వెంటనే ఆదుకోవలెనని

కాళహస్తి, కుప్పం శాసనసభ్యుల వినతి

పెక్కులి డివిజన్‌లో తక్కావీ బుణాల మంజూరు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కర్నూలు, ఆగస్టు 19—"జిల్లాలో సకాలంలో వర్షాలు కురవనందున జనం తప్పక వస్తుంది. వెంటనే తాత్కాలిక కరవు పనులను ప్రారంభించినప్పటికి శాశ్వత కరవు నివారణకై ముఖ్యమంత్రి చేస్తున్న కృషి అపారం" అని కోడుమూరు శాసనసభ్యులు శ్రీ పి. రామరత్నారావు నేడొక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

శ్రీ రామరత్నారావు తమ ప్రకటనలో ఇంకా ఇలా అన్నారు: "జిల్లాలోని కె. సి. కాల్వ, తుంగభద్ర దిగువ కాల్వ కింది వంట కొంత కనబడినా, కాల్వలో తగినంత నీరు లేకపోతే వరిపండలు కూడా దెబ్బతినగలవు.

"కర్నూలు తాలూకాలోని లొద్దిపల్లి, పన్నూరు, ఉయ్యాలవాడ, ఉప్పలపాడు, గుట్టపాడు, మరికొన్ని గ్రామాలను తుంగభద్ర దిగువ కాల్వ ఆయకట్టులో చేర్చడం మంచిది.

"చిన్నదేకూరు, ఉలిందకొండ, పి. కాండ్రపాడు గ్రామాలలో చిన్న చెరువులు వున్నా బాలినంత నీరు లేదు. కర్నూలు తాలూకాలోని బండరు భూములను త్వరగా పంచిపెడుతూ, ప్రతి గ్రామంలోను హరిజనులకు మంచినీటి బావిని త్రవ్వించాలి.

"జిల్లాలోని దారిద్ర్యాన్ని ఎదుర్కొనడానికి ప్రభుత్వంతోపాటు, ప్రజలు కూడా సహకరించాలి."

ప్రభుత్వ సహాయక చర్యలకు రాష్ట్ర స్వతంత్ర పార్టీ నాయకుని విజ్ఞప్తి

విజయవాడ, ఆగస్టు 19 — ఆంధ్రప్రదేశ్ స్వతంత్రపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ సుంకర సత్యనారాయణ ఈ కింది విధంగా పత్రికా ప్రకటన చేశారు.

"రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో ఏర్పడిన కాటక పరిస్థితుల వార్తలు వస్తున్నాయి. ఇది చాలా తీవ్ర విషయం. కరవు ప్రాంతాలలోని బాధితులకు తానటగ నిలిచి సహాయం చేయడానికి ఇప్పటికే ఆలస్యమైపోయింది.

వర్షాలులేని కారణంగా పెక్కు జిల్లాలలో ఇంతవరకు నాట్లు పడకపోవడం. పడినచోట వానల లేమిచేత ఎండిపోతున్నట్టు వార్తలు రావడం హృదయవిదారకంగా వుంది. ఇలా పరిస్థితులు కొనసాగితే రాష్ట్రంలో తీవ్రమైన కాటకం రాకతప్పదు.

కొండ ప్రాంతాలలో వర్షాలు లేనందువలన స్వల్పనీటి పారుదల ప్రాజెక్టులు నీరు లేక వట్టిపోయినాయి. వ్యవసాయ కలాపాలు స్థంభించినాయి.

తీవ్ర వర్షాభావానికి గురి అయి కాటకం వ్యాపించిన శ్రీకాకుళం, విశాఖపట్టణం జిల్లాలలో పర్యటించిన సర్దార్ గౌతు లచ్చన్న ఆయా జిల్లాలలోని తీవ్ర పరిస్థితిని ప్రభుత్వానికి అప్పుడే తెలియజేశారు.

రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలోను శ్రీ లచ్చన్న పర్యటించి వర్షాభావ పరిస్థితులను ప్రభుత్వానికి నివేదించగలరు.

రాష్ట్రంలో ఏర్పడిన ఈ జీవ పరిస్థితిపై సత్వర సహాయక చర్యలకు పూనుకొనవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాం.

వస్త్రం వసూళ్ళను విలిపివేయడం, వ్యవసాయదారుల నుంచి వ్యవసాయ బుణాల వసూళ్ళ విలుపుదల మంచినీటి బావుల త్రవ్వకం, నీటి పారుదల బావుల త్రవ్వకానికి సబ్సిడీలమంజూరు రైతులకు పరవతి సౌకర్యాలు కల్పించడం. పశుగ్రాసం సప్లయి చేయడం వంటి కార్యక్రమాలను చేపట్టి ప్రజలకు సహాయ పడవలసిందిగా ప్రభుత్వాన్ని కోరడమైంది.

కుప్పం ప్రాంతం

కుప్పం, ఆగస్టు 19— చిత్తూరు జిల్లా కుప్పం నుంచి అక్కడి దుర్భర స్థితిగతులను శాసనసభ్యుడు శ్రీ డి. పెంకటేశం ఈ కింది వివరం తెలియచేశారు:

"కుప్పంతాలూకాలో జీవనపరిస్థితులు రోజురోజుకు దివమిస్తున్నాయి. జీవ దేవత ప్రళయ తాండవానికి భయపడి పేద ప్రజానీకం సరిహద్దు రాష్ట్రాలకు వలసపోతున్నారు. ఈ ప్రాంతం ప్రజలలో ఎక్కడ చూచినా నిరాశ నిస్పృహ గోచరిస్తున్నది.

"తండి గింజల కరవుతోపాటు త్రాగే నీటికి కూడ కరవు ఏర్పడినది. పశ్చిమ పొలాలే లేవు.

"ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జీవ నివారణ పనులకు మంజూరు చేసిన 28 లక్షల రూపాయల మొత్తం అర్హపడమేగాక, చాల పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయి. పేద ప్రజానీకం కూలినులు లేక బాధపడుతున్నారు. ప్రభుత్వం వెంటనే జీవ నివారణ పనులకు కనీసం కోటి రూపాయలయినా అలస్యం చేయక మంజూరు చేయాలి.

"జీవ నివారణ పనులను నిర్వహించడంలో చిత్తూరు జిల్లాలో రహదారి శాఖవారు రాత్రింబవళ్ళు పనిచేసి, ఎన్నో నిర్మాణాత్మకమయిన కార్యక్రమాలను చేయడం సంతోషించతగిన విషయం. చిత్తూరు-కుప్పం రహదారి మార్గాన్ని ఎంతో అభివృద్ధి చేస్తున్నారు. అనేక దశాబ్దాలుగ నిలిచిపోయిన సంపనేరు చెఱువుపై మార్గాన్ని విశాలం చేస్తున్నారు. కుప్పం-కృష్ణగిరి మార్గాన్ని మార్గదర్శకంగా చేస్తున్నారు. రహదారి శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ హూడ్‌కు, అసిస్టెంటు ఇంజనీరు శ్రీ వి. ఎస్. మూర్తికి ఈ ప్రాంతం ప్రజల తరపున ధన్యవాదాలర్పిస్తున్నాను. చిత్తూరు జిల్లా కలెక్టరు శ్రీ అవంట రహదారి శాఖకు కావలసిన నిధులను వెంటనే చేకూర్చవలెనని కోరుతున్నాను".

భీమునిపట్నం తాలూకా

చిట్టివలస, ఆగస్టు 19 — విశాఖజిల్లా భీమునిపట్నం తాలూకా కిసాన్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ అనుపోజు అన్నాజీరావు ఈ కింది విధంగా తెలియచేశారు.

"భీమిలితాలూకాలో సకాలంలో కొంచెం వర్షించినందున రైతులు ఉత్సాహంతో సాహసించి, అప్పులపాలయి, వ్యవసాయోత్పత్తికి కావలసిన సకల ఏర్పాట్లు కావించి వేరుశెనగ, గంటి, బోడి, వరి మొదలుగాగల నేద్యం చేశారు. ఎండలో సర్వస్వం మాడిపోతున్నాయి. రైతులు భయాందోళనలో మునిగిపోయినారు. మరి భవిష్యత్తు లేదు. రెండవ గత్యంతరం లేదు. ఈ తాలూకా పూర్తిగా వర్షాభావంపై వున్నది.

"ఈతరుణంలో, ప్రభుత్వం రైతులను, రైతుకూలీలను ఆదుకోవాలి. కరవుపనులను తక్షణం కల్పించాలి, మాతులకై దీర్ఘకాలిక రుణాలు మంజూరు చేయాలి. చెరువులకు నీటి వనరులను మళ్ళించడానికి, మరమత్తులు చేయించడానికి రహదారులనిర్మించడానికి మంచినీళ్ళబావులను త్రవ్వించడానికి వెనువెంటనే కరవు పనుల క్రింద ఎక్కువ ధనం కేటాయించి కార్యక్రమం చేపట్టాలి పేద రైతులను రైతు కూలీలను ఆదుకోవలెనని ప్రార్థిస్తున్నాను."

పెక్కులి డివిజన్‌లో తక్కావీ బుణాలు

పెక్కులి, ఆగస్టు 19— శ్రీకాకుళం జిల్లాలోని పెక్కులి రెవిన్యూ డివిజన్‌లో కరవు బాధిత గ్రామాలకు సబ్ కలెక్టరు శ్రీ టి. మునివెంకటప్ప తక్కావీ బుణాల కింద రు 1, 23 వేలను పెక్కులి సమితికి రు 55 వేలను, కాశీబుగ్గసమితికి 35 వేలను ఇచ్చాపురంసమితికి రు 33 వేలనుపంచారు.

పెక్కులి సమితికి అదనపు బుణం మంజూరుకు కలెక్టరును కోరారు.

గుడివాడలో వార్తాచిత్రోత్సవం

విజయవాడ, ఆగస్టు 19—గుడివాడలో ఇటీవల వార్తాచిత్రాల ఉత్సవం జనసంబంధ శాఖ, కృష్ణా జిల్లా రోటరీ క్లబ్ వారు సంయుక్తంగా నిర్వహించారు.

కృష్ణా జిల్లా కలెక్టర్ పర్సనల్ అసిస్టెంట్ శ్రీ రామరత్నం ఉత్సవాన్ని ప్రారంభించారు.

ప్రజలలో రక్షణ, వ్యవసాయం నీటి పారుదల ఆరోగ్యం, కుటుంబనియంత్రణ మున్నగు అంశాలపై మక్కువపెంచే ఉద్దేశంతో ఈ వార్తా చిత్రోత్సవం నిర్వహించబడింది.

దేశంలో ఇంకా ఎనభై శాతం అవిద్యావంతులుగా వున్న ఈ దశలో వార్తా చిత్రాల ప్రచారం అవసరం చాలావుందని శ్రీ రాజరత్నం అన్నారు.

నదిలో బస్సులు పడగా వందమంది మృతి

మధ్య జపాన్‌లో దుస్సంఘటన

టోక్యో, ఆగస్టు 19—మొన్న ఉదయం మధ్య జపాన్‌లో కొండచెరియ కూలిన పరితంగా రెండుబస్సులు హిడానదిలోపడిపోగా వాటిలోని వంద మంది మరణించినట్టు వార్తలు అందినవి.

ఇవి టూరిస్టు బస్సులని, వాటిలో స్త్రీలు పిల్లలు కూడా కలరని తెలియవచ్చింది.

ఈ బస్సులలో ఒక డ్రైవర్, మరి ఇద్దరు మాత్రం ఒడ్డుకు ఈదుకొని సురక్షితంగా రాగలిగారు.

నిన్న మధ్యాహ్నానికి పోలీసులు 19 మృతదేహాలను వెలికితీశారు.

యుద్ధ ప్రసక్తి

ఇండియాకు లేదని శ్రీ చావన్ వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 19— యుద్ధమన్నా, సైనిక బల ప్రదర్శనమన్నా ఇండియా ఇష్టపడదని. ఇందుకు కారణం యుద్ధంవలన మానవ మనుగడకు కలిగే విపత్కర పరిణామాలను ఏమాత్రమూ వలేక పోవడమేనని హోం మంత్రి శ్రీ చావన్ రక్షణ కలాపాల అవగాహనా సంస్థ ప్రచురించిన ఒక పత్రికకు వ్రాసిన ఉపోద్ఘాతంలో పేర్కొన్నారు.

మనం అణుయుగంలో నివసిస్తున్నామని, ఒకవేళ మనం ఆయుధ సంపత్తిని పెంపొందించుకుని యుద్ధం చేయాలన్నా రాజకీయ, సాంకేతిక యుద్ధ తాంత్రిక సమస్యల నుంచి వేరుకానేరమని ఆయన ఆ ఉపోద్ఘాతంలో ఉటంకించారు.

నైరోబీలో గాంధీజీ రచనల ప్రదర్శన

నైరోబి, ఆగస్టు 19—మహాత్మాగాంధి జీవితం, రచనలకు సంబంధించిన ప్రదర్శనకు నేడిక్కడ భారత కాత్కాలిక హైకమిషనర్ శ్రీ వి. డిసా డా ప్రారంభోత్సవం చేశారు.

ఈ తరంలో మాత్రమేగాక చరిత్రలోనే గొప్పవారిలో ఒకరైన మహాత్మా గాంధీ సందేశాన్ని ప్రజలకు అందజేయడానికి ఇట్టి ప్రదర్శనలు అత్యవసరమని శ్రీ డిసా అన్నారు.

గాంధిజీ శత జయంత్యుత్సవాల సందర్భంలో ఆయన సందేశాన్ని ప్రతి ఒక్కరికి తెలియచేయాలని ఆయన ఉద్బోధించారు.

వియత్నాంలో యుద్ధ విరమణ ప్రతిపాదన

శ్రీ హంఫ్రీ సమర్థన

వాషింగ్టన్, ఆగస్టు 19— ఉత్తర వియత్నాంపై బాంబుదాడులను పూర్తిగా నిలుపుదల చేయడంతో సహా యుద్ధ విరమణ సాధనకు తాను అనుకూలిస్తానేనని నిన్న ఉపాధ్యక్షుడు హ్యూబర్ట్ హంఫ్రీ ప్రకటించారు.

అయితే, యుద్ధ తర్యలను తగ్గించడానికి హానోయ్ తన సంసిద్ధతను ప్రకటించడం అవసరమని ఆయన స్పష్టీకరించారు.

శ్రీ హంఫ్రీ తన టెలివిజన్ ప్రసంగంలో పారిస్‌లో అమెరికా, ఉత్తర వియత్నామ్ ప్రతినిధివర్గాల మధ్య జరుగుతున్న తర్పల గురించి ప్రస్తావిస్తూ అవి మందకొడిగా సాగుతున్నప్పటికీ సుస్థిర పురోభివృద్ధిని సాధిస్తున్నవన్న అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.

ప్రెసిడెంట్ పదవికి డెమొక్రాటిక్ పార్టీ అభ్యర్థిగా ఎన్నిక కావడానికి విశేషావకాశాలు కలవని భావిస్తున్న శ్రీ హంఫ్రీ వియత్నాం భావిష్యత్తుపై సెనెటర్ రాబర్ట్ కెనెడీ అభిప్రాయాలతో తాను ఏకీభవించినట్టు పునరుద్ఘాటించారు.

అమెరికన్ ఖైదీల అల్లర్లు

దానాంగ్, ఆగస్టు 19— నిన్న ఇక్కడ ఒక జెయిల్‌లోని అమెరికన్ ఖైదీలు కోపోద్రిక్తులై, దౌర్జన్యదర్యలకు దిగినప్పుడు సాయుధ సైనిక పోలీసు బృందం జోక్యంచేసుకుని, బాష్పవాయుప్రయోగంచేసినట్టు అమెరికా సైనిక ప్రతినిధి చెప్పారు.

కడచిన వారంలో ఈ జెయిల్‌లో అల్లర్లు జరగడం ఇది రెండవ వ్యాయం శుక్రవారం నాడు చెలరేగిన దౌర్జన్య కాండలో తొమ్మండుగురు సైనికులు, వారిలో ఎనమండుగురు ఖైదీలు. స్వల్పంగా గాయపడ్డారు.

అమెరికన్ సేనలచే వైగాన్ సైనికుల వధ

సింగపూర్, ఆగస్టు 19—వియత్కాంగ్ దళంతో జరిగిన పోరాటంలో మరణించిన తమ తోడి సైనికుల మృతదేహాలను తీసికొని వెళ్ళడానికి అమెరికన్ హెలికాప్టర్లు నిరాకరించినందుకు కోపావేశులైన దక్షిణ వియత్నామ్ సైనికులు తిరుగుబాటు జరపగా, వారిలో 30 మందిని అమెరికన్ సేనలు కాల్చి చంపినట్టు నిన్న హానోయ్ రేడియో ప్రకటించింది.

ఈ సంఘటన జులై 24 వ తేదీన రబ్బరు పరిశ్రమ కేంద్రమైన లాక్‌విన్ పట్టణం సమీపాన జరిగినట్టు ఆ రేడియో వెల్లడించింది,

అకోలా ప్రాంతంలో విద్యార్థుల అల్లర్లు

కరంజా పట్టణంలో ఆఫీసులపై రాళ్ళు

మరిరెండు తాలూకా కేంద్రాలలో కూడా ప్రదర్శనలు

అకోలా, ఆగస్టు 19—

అకోలా జిల్లాలోని కరంజా అను తాలూకా కేంద్రంలోని పెక్కు ప్రభుత్వ కార్యాలయాలపై నేటి ఉదయం విద్యార్థి ప్రదర్శకులు దాడులు చేసినట్టు ఇక్కడికి అందిన వార్తలు తెల్పుతున్నాయి.

కోపోద్రిక్తులైన విద్యార్థులు పోలీసు స్టేషన్, పవర్‌హౌస, పోస్టాఫీసు, టెలిఫోన్ ఎక్స్ఛేంజీలమీద రాళ్ళు రువ్వారు.

ప్రదర్శకుల దాడికి స్థానిక పంచాయతీ సమితి కార్యాలయం కూడా లోనైనది. తర్వాత విద్యార్థి సమూహం తరంజాలోని స్టేషన్‌మీద కూడా దాడి జరిపి, స్టేషన్ పర్నిచర్‌ను, రికార్డులను విధ్వంసంచేసి టెలిఫోన్ తీగలను తెగగొట్టినట్టు కూడా ఈ వార్తలు తెల్పుతున్నాయి.

అకోట్, మూర్తికాపురులలో కూడా నేటి ఉదయం విద్యార్థులు దౌర్జన్య పూరిత ప్రదర్శనలు జరిపినట్టు కూడా ఇక్కడికి ప్రదర్శనలు జరిపినట్టు వార్తలు చేరాయి.

వ్యవసాయ విశ్వవిద్యాలయం విషయపై విదర్భవాదాన్ని త్రోసివుచ్చి, రాహూరిలో దాన్ని స్థాపించడానికి మహారాష్ట్ర ప్రభుత్వం తీసికొన్న నిర్ణయం పట్ల విరసనగానే ఈ తాలూకా కేంద్రాలలో కూడా ప్రదర్శనలు చెలరేగినట్టు తెలుస్తున్నది.

అమరావతి అల్లర్లు

వాగపూర్, ఆగస్టు 19 — నిన్నరాత్రి అమరావతి నగరాన్ని అలముకున్న విద్యార్థుల దౌర్జన్య కాండ వివరాలు నేడు ఇక్కడికి అందాయి.

దాదాపు 500 మంది విద్యార్థులు అమరావతి సమీపానవున్న ధామన్‌గావ్ రైల్వే స్టేషన్‌లోని సిగ్నల్ వైర్‌లను విచ్ఛిన్నం చేసినట్టు, మహారాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖ ఉపమంత్రి శ్రీ ఎం. జి. అగర్వాల్ ప్రయాణంచేస్తున్న రైలును ఆపివేసినట్టు నేటి ఉదయం అందిన వార్తలు తెల్పుతున్నాయి

రైలుబండి ఆగివున్న టైమ్ సిగ్నల్ వద్దకు స్టేషన్ మాస్టర్ కాలినడకన వెళ్ళి, అక్కడి నుంచి బండిని తర్వాత స్టేషనుకు తీసుకువివచ్చారట.

విద్యార్థులు కొంతసేపు ఉపమంత్రిని మెరవ చేశారు. పోలీసులు జోక్యంచేసికున్న తర్వాతనే ఆయన వెళ్ళడానికి ప్రదర్శకులు అనుమతించారు.

నిన్న సాయంత్రం పోలీసులు ఒక విద్యార్థి నాయకుని అరెస్టు చేయడంతో అమరావతిలో అల్లర్లు చెలరేగాయి.

స్థానిక కాంగ్రెసు కార్యకర్తల సమావేశాన్ని నిరోధించేనిమిత్తం నగర పరిషత్ కార్యాలయాన్ని విద్యార్థులు ముట్టడి చేసినప్పుడు పోలీసు జీప్‌పై రాళ్ళు రువ్విన నేరం మీద విద్యార్థి నాయకుని నిర్బంధించారు.

కోపావేశులైన విద్యార్థులు పోలీసులపై రాళ్ళవర్షం కురిపించారు. అకోలాలో శనివారం నాడు లాఠీ ఛార్జీ చేసినందుకు నిరసనగా వారు ఇట్టి చర్యకు ఉద్యమించారు.

పరిస్థితి అదుపు తప్పుతున్నదని తెలుసుకొన్న తర్వాత పోలీసులు లాఠీ ఛార్జీ చేసి విద్యార్థుల సమూహాన్ని చెదర గొట్టారు. కొందరు ప్రదర్శకులు నగర్ ఆఫీసులోని పర్నిచర్‌కు నిప్పుపెట్టారట. వీధి లైటు బల్బులను తునాతునకలు చేశారట.

ఆ రోజు రాత్రి ప్రొద్దుపోయే వరకు విద్యార్థి ప్రదర్శకులు పోలీసులమీద విచ్చలవిడిగా రాళ్ళు రువ్వుతూనే వున్నారు, ముగ్గురు పోలీసులు గాయపడ్డారు.

అట్టి సమయంలో గుంపును చెదరగొట్టడానికి పోలీసులు మూడు రౌండ్లు కాల్పులు జరిపారు.

మొత్తం నగరంలో 144 వ సెక్షన్‌ను విధించినప్పటికీ, విద్యార్థులు చిన్నచిన్న జట్టుగా వీధులలో సంచరిస్తూనే వున్నారని అమరావతి పోలీసు ప్రధాన కార్యాలయం నుంచి అందిన సమాచారం తెల్పుతున్నది.

పోలీసులు లౌడ్ స్పీకర్లతో వ్యాన్‌లలో వీధులన్నిటిని గస్తీ తిరుగుతూ విశేషాజ్ఞను పాటించవలసిందిగా ప్రజలను విజ్ఞప్తిచేస్తున్నారు.

నగరంలోని అన్ని దుకాణాలను, వ్యాపార సంస్థలను మూసివేయడంతో పౌర జీవితం పూర్తిగా స్తంభించిపోయింది.

అకోలా పరిస్థితి

నాగపూరు, ఆగస్టు 19— అకోలా నగరంలోని ఉత్తరప్రాంతంలో నేటి ఉదయం కర్ఫ్యూను సడలించినట్టు ఇక్కడికి అధికారపూర్వకంగా అందిన వార్తలు తెల్పుతున్నాయి.

తక్కిన ప్రాంతాలలో కర్ఫ్యూను రేపు ఉదయం 8-30 గంటల వరకు పొడిగించారు.

శనివారం సంఘటనలలో దాదాపు 25 లక్షల ఆస్తి నష్టమైనట్టు అంచనా వేస్తున్నారు.

ఇంతవరకు సుమారు 350 మందిని అరెస్టు చేశారు.

ఆయుర్వేద మహామండలి

ఏలూరు, ఆగస్టు 19— ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మహామండలి వైద్యాధిక, కార్యవర్గ, స్థాయి సమితుల సమావేశం విశాఖజిల్లా యలమంచిలి క్లబ్బులో శ్రీ వి. టి. వి. రామానుజస్వామి అధ్యక్షతన 25 వ తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు జరుగుతుందని కార్యదర్శి శ్రీ పెద్దింటి వెంకటాచార్యులు తెలియచేశారు.

బీహార్ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాలు

అధ్యక్షుడు శ్రీ ఏ.పి. శర్మ వివరణ

పాట్నా, ఆగస్టు 19—కొంత మంది కాంగ్రెస్ వాదులు ఏర్పాటు చేయతలపెట్టిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం కాంగ్రెస్ సంస్థకు బలం చేకూర్చక పోగా, హానికరిగిస్తుందని బీహార్ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఏ.పి. శర్మ నిన్న ఇక్కడ తెలియజేశారు.

పరిస్థితిని ఉపయోగించుకొని, రాష్ట్ర కాంగ్రెస్‌పై ప్రచారంచేయడానికి కూడా ఆ సమావేశం ప్రతిపాదలకు అవకాశం ఇస్తుందని కూడా ఆయన చెప్పారు.

రాష్ట్ర కాంగ్రెస్‌లోని పద్నాలుగు మంది అగ్రనాయకులు, హరియానా కాంగ్రెస్ వ్యవహారాలలో జోక్యంకలిగించుచున్నట్టుగా బీహార్ కాంగ్రెస్ వ్యవహారాలలో కూడా ఎ. ఐ. సి. సి. జోక్యం కలిగించుకొనవలసిన అవసరముందని లేనిన ప్రకటనను పై వ్యాఖ్యానిస్తూ, రాష్ట్ర పరిస్థితిని ఎదుర్కొనగల బలం బీహార్ కాంగ్రెస్‌కు ఉందని, హరియానాలో పరిస్థితి యిందుకు భిన్నమని శ్రీ శర్మ తెలియజేశారు.

వచ్చే మధ్యంతర ఎన్నికలలో పార్టీని పునర్నిర్మాణం చేసేందుకు కార్యక్రమాన్ని తయారు చేయడానికి కాంగ్రెస్ వాదులు సదస్సు జరపాలని కొంతమంది పార్లమెంటు సభ్యులు చేసిన సూచనను ఆయన తిరస్కరించారు.

దక్షిణాదిలో పార్లమెంటు సమావేశాలు

స్థల నిర్దేశానికి పార్లమెంటరీ సంఘం పర్యటన

న్యూఢిల్లీ, ఆగస్టు 19— దక్షిణాదిలో పార్లమెంటు సమావేశాన్ని నిర్వహించేందుకుగల సాధ్యాసాధ్యాలను పరిశీలించడానికి ప్రత్యేక పార్లమెంటరీ సంఘం సెప్టెంబరు 10 నుంచి ఇరవై వరకు బెంగుళూరు, తిరువేంద్రంలో పర్యటించనున్నట్టు తెలుస్తున్నది.

ఈ పార్లమెంటరీ సంఘానికి శ్రీ ఎస్. ఆర్. రనే నాయకత్వం వహిస్తారు. వీరు సమావేశాల నిర్వహణపై మైసూరు, కేరళ ప్రభుత్వాలతో చర్చలు జరుపుతారు.

ఆంధ్ర, మద్రాసు ప్రభుత్వాలు పార్లమెంటరీ సమావేశాలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేయలేమని ఇదివరకే తెలియజేశాయి. ఇక తిరువేంద్రం, బెంగుళూరులో దేనినైనా ఎన్నిక చేసుకోవాలి.

దక్షిణాదిలో ఎక్కడైనాసరే పార్లమెంటు సమావేశం జరిపడానికి అవసరంగా కోటి రూపాయలు కావలసి వస్తాయని అంచనా.

కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నిజలింగప్ప ముఖ్యమంత్రిగా వున్నప్పుడు దక్షిణాదిలో ఏసమావేశమైనా మే నెలలో జరగడం సముచితమని సలహా ఇచ్చినట్టు తెలుస్తున్నది.

తోలుబొమ్మల ద్వారా కుటుంబ నియంత్రణ విధానాల ప్రచారం

న్యూఢిల్లీ, ఆగస్టు 19—ఒకానొకప్పుడు లక్షలాది ప్రజలకు వినోదం కలిగించి, తుదకు మరుగున పడిపోయిన తోలుబొమ్మలను, కుటుంబ నియంత్రణకు ప్రచారం గావించడానికి పునరుద్ధరిస్తున్నారు.

భావసమైక్యత, వ్యవసాయోత్పత్తి, అభివృద్ధి, కుటుంబనియంత్రణ, ప్రొహిబిషన్ మున్నగువాటిని తోలుబొమ్మలు, హరికథలు, పట్టిపాటలు, నాటకాల ద్వారా ప్రచారంగావించడానికి తగిన మార్గాలను అనుసరించేనిమిత్తం దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 50మంది నిపుణులు న్యూఢిల్లీలో 20 వ తేదీన సమావేశం కానున్నారు

రెండురోజులపాటుజరిగే ఈ సదస్సుకు కేంద్ర సమాచారమంత్రి శ్రీ షా ప్రారంభోత్సవంచేస్తారు.

మదిరలో శ్రీ వట్టికొండ రామకోటయ్య మృతి

మదిర, ఆగస్టు 19 — హైదరాబాద్ కాంగ్రెసు కార్యకర్త శ్రీ వట్టికొండ రామకోటయ్య మొన్న ఇక్కడ హృద్రోగంవల్ల మరణించారు. ఆయనకు తల్లి, భార్య కూతురు వున్నారు.

ఇండియాపై పాక్ యుద్ధ ప్రయత్నాలు

మద్రాసు సభలో శ్రీ మథోక్ వివరణ

మద్రాసు, ఆగస్టు 19—ఇండియాపై మరొకమారు దాడిచేయడానికి పాకిస్తాన్ సన్నద్ధమవుతున్నదని భారతీయ జనసంఘం మాజీ అధ్యక్షులు, పార్లమెంటు సభ్యులు నిన్న ఇక్కడ అన్నారు.

ఆయన ఇక్కడ జనసంఘ నగరశాఖను ప్రారంభించారు.

అమెరికా, చైనా, రష్యాలనుంచి ఆయుధాలను ఉచితంగా పేకరించడమే కాకుండా అరబ్ దేశాలనుంచి పొందిన అప్పులతో ఆయుధాలను కొనుగోలు చేస్తున్నదని అంతేకాక అత్యంత అధునాతనమైన ఆయుధాలతో తన సైనిక దళాన్ని మెరుగుపరచిందని ఆయన వివరించారు.

పాకిస్తాన్ చేస్తున్న ఈ ప్రయత్నాలన్నీ ఇండియాపై దాడి జరిపే దుర్బుద్ధితో కూడినవేనని, ఈ దాడిదాడి చేస్తే భయంకరంగాను భారీగాను వుంటుందని శ్రీ మథోక్ అభిప్రాయపడారు.

1965లో యుద్ధానికి తలపడినప్పుడే పాకిస్తాన్‌ను మట్టుపెట్ట వలసిందని,అప్పుడు ఇండియా సమర్థవంతంగా నిర్వహించలేకపోయిందని ఇంకా ఇప్పుడు యుద్ధం తప్పనిసరి అవుతున్నదని అన్నారు.

దేశ లాభకేమాలను ప్రధానంగా వుంచి జాతీయతా భావాన్ని పటిష్టంగా పెంపొందించుటంకె బయట శక్తులేవీ మనదేశంపై దాడిజరపలేవని ఆయన అన్నారు.

ఇరవై సంవత్సరాలు దేశాన్ని పరిపాలించిన కాంగ్రెసుపార్టీ బలహీనమైన ప్రజలలో జాతీయ భావాన్ని పెంచలేకపోగా తన అధికారాన్ని పదిలపరచుకునే ఉద్దేశంతో దేశంలో పిచ్చిన్నకర ప్రమాదకర శక్తులను ప్రోత్సహించిందని శ్రీ మథోక్ ఆరోపించారు.

భాషావాదం, ప్రాంతీయవాదం, కులమత తత్వాలను ప్రోత్సహించిన ఈ కాంగ్రెసు పార్టీయే డి.యం.కె. ముస్లిం లీగ్ వంటి పార్టీల పుట్టుకకు కారణమైందని ఆయన విమర్శించారు.

కాంగ్రెసుపార్టీ అనుసరించే సెక్యులర్ విధానం విఫలమైందని ఆయన శంకించారు.

హిందువులకై ఒక న్యాయాన్ని మహమ్మదీయులపై మరొక న్యాయాన్ని ఆరోపించడం నిజమైన సెక్యులరిజం కాదని, కాంగ్రెసు ప్రతిపాదించిన ఈ మత రహిత విధానం దేశంలో మతకల్లోలాలను పెచ్చరిల్ల జేశాయని శ్రీ మథోక్ తీవ్రంగా విమర్శించారు.

ప్రపంచంలో జాతీయతాభావాన్ని ఒక్క జనసంఘమే కుదురు గొల్పుతున్నదని ఆయన అన్నారు.

మద్రాసు జనసంఘ అధ్యక్షులు శ్రీ కె. నారాయణరావు ప్రసంగిస్తూ, మద్రాసులో 17 నెలల నుంచి పాలన చేస్తున్న డి.యం.కె. అన్ని రంగాలలోను తన బలహీనతలను బుజువు చేసుకున్నదని, శాంతి భద్రతలు ఈ కాలంలో మృగ్యమైనాయని అయన డి. యం. కె.ను దుయ్యబట్టారు.

ఆఫీసులలో దేవుళ్ళపొటోలను తీసివేయాలంటూ డి. యం. కె. ఇటీవల జారీచేసిన ఉత్తర్వును శ్రీ నారాయణరావు విమర్శిస్తూ, సెక్యులరిజం పేరుతో డి. యం. కె. నాస్తికతను ప్రతిపాదిస్తున్నదని అన్నారు.

ఇండియాను అఖండంగా రూపొందించడమే జనసంఘ ధ్యేయమని శ్రీ మథోక్ అన్నారు.

అయితే ఈ అఖండత్వం ఏరూపంగా సాధ్యమో మాత్రం ఆయన వివరించలేదు.

సహజ పరిణామగతిలో రెండు దేశాలు విలీనం కాక తప్పదని ఆయన వివరీకరించారు.

ఉత్తర కొరియా తూర్పు జర్మనీల ఉనికి ఎంత యదార్థమో పాకిస్తాన్ ఉనికి కూడా అంతే సత్యమని కొరియా జర్మనీల బలవత్సాధ్యమని తలచినపుడు, ఇండియా, పాకిస్తాన్‌ల విలీనం ఒకటి ఎందుకు కారాదని ఆయన ప్రశ్నించారు.

కిరోసిన్ దిగుమతి

ఈ సంవత్సరం నాలుగు లక్షల టన్నులకు తగ్గింపు

న్యూఢిల్లీ, ఆగస్టు 19—భారత దేశపు కిరోసిన్ దిగుమతి 1968 నాటికి నాలుగు లక్షల టన్నులకు తగ్గిపోయింది. 1965 సంవత్సరంలో భారతదేశం పదకొండు లక్షల తొంభై వేల టన్నుల కిరోసిన్ దిగుమతి చేసుకొన్నది. 1969 లో లక్షయాభై వేల టన్నుల కిరోసిన్ మాత్రమే దిగుమతి చేసుకోవచ్చునని అశిస్తున్నారు.

పెట్రోలు ఉత్పత్తుల విషయంలో ఇంతకు ముందే స్వయం సమృద్ధి సాధించబడింది. గత సంవత్సరంలో 20 శాతం కిరోసిన్, కొన్ని బ్యూటిలెంట్సు దిగుమతి చేసుకుంటే సరిపోయింది.

వచ్చే మూడు సంవత్సరాలలో కిరోసిన్ అవసరాలలో స్వయం సమృద్ధి సాధించవచ్చునని ఆశిస్తున్నారు.

శ్రీ నిజలింగప్పతో పంజాబ్ నాయకుల భేటీ

న్యూఢిల్లీ, ఆగస్టు 19— రాజ్యసభ సభ్యులు శ్రీ గుర్బచన్ సింగ్ మజీఠియా, పార్లమెంటు సభ్యులు శ్రీ బుటాసింగ్ నిన్న ఇక్కడ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నిజలింగప్పను కలుసుకొని, పంజాబ్‌లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటుచేసినట్టయితే, కాంగ్రెస్ శాసనసభా పార్టీ నాయకత్వంలో మార్పు చేయకూడదని చెప్పినట్టు తెలుస్తున్నది.

సూయెజ్ ప్రాంతంలో కొత్త విమాన దాడి

ఈజిప్టు, ఇజ్రాయెల్ పరస్పరారోపణలు

కయిరో, ఆగస్టు 19—

రెండు ఇజ్రాయిలీ మిరేజ్ రకం విమానాలు నిన్న సూయెజ్ మండలం ఉత్తర భాగంలోని యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ గగన పరిధిల

కడలి గ్రామానికి మంచినీటి పథకం

మంత్రి శ్రీ తోట రామస్వామిచే ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజోలు, ఆగస్టు 19 — లక్ష ఇరవై వేల రూపాయల వ్యయంతో నిర్మించిన రక్షిత మంచినీటి సరఫరా పథకానికి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి శ్రీ తోట రామస్వామి మొన్న కడలి గ్రామంలో ప్రారంభోత్సవం చేశారు.

పదమూడు వేల వ్యయంతో నిర్మించిన పంచాయతీ భవనానికి రాష్ట్ర దేవాదాయ శాఖమంత్రి శ్రీ రుద్రరాజు రామలింగరాజు శంకుస్థాపనోత్సవం జరిపారు. పంచాయతీకి చెందిన పశువైద్యశాల భవననిర్మాణానికి, రాజోలు పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ సంగెన వేణుగోపాలం శంకుస్థాపన చేశారు.

మంత్రులు ఇద్దరూ శ్రీ కపోతేశ్వర స్వామి ఆలయం ధర్మకర్తలు శ్రీయుతులు కాకట్ట సూర్యనారాయణమూర్తి, మైలవరపు రాధాకృష్ణ, వానంశెట్టి పుల్లయ్య ప్రభృతులు స్వాగతమిచ్చి పూర్ణకుంభాలతో మంగళ వాయిద్యాలతో స్వామి సందర్శనం చేయించారు.

సభకు శాసనసభ్యులు శ్రీ గెడ్డం మహాలక్ష్మి అధ్యక్షత వహించారు. శాసనసభ్యులు శ్రీ నైనాల గణేశ్వరరావు సభను ప్రారంభించారు.

సభలో మంత్రులిద్దరూ కలిసి వివిధ సంస్థలు, దేవస్థానం, పంచాయతీ, పౌరులు పక్షాన స్వాగతవచనాలను నమర్పించారు.

లూటు కుర్రు

పాతగన్నవరం పంచాయతీ సమితికి చెందిన లూటుకుర్రులో హరిజన పేదకుటుంబాలకు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పంచాయతీ శాఖ, అటవీశాఖల మంత్రి శ్రీ తోట రామస్వామి ఇండ్ల స్థలాలను మంజూరుచేస్తూ, గ్రాంటు చేసిన 82 పట్టాలను అందచేశారు.

ఇండ్లు నిర్మించుకొనడానికి సుమారు ఆరున్నర ఎకరాల భూమిలో శాసనసభ్యులు శ్రీ నైనాల గణేశ్వరరావు శంకుస్థాపన చేశారు.

పట్టాల ప్రదానోత్సవం సభకు శ్రీ గోకవరపు పెరుమాళ్ళు స్వామి అధ్యక్షత వహించారు.

ఈ కార్యక్రమం పట్ల ఎంతో శ్రద్ధ కనపరచిన పంచాయతి సర్పంచ్ శ్రీ కశిరెడ్డి వెంకట చలంగారిని వక్తలు అభినందించారు.

'నరసాపురం ఫెర్రీ మునిసిపాలిటీకి బదలాయింపు'

మంత్రి శ్రీ తోటరామస్వామికి పురపాలకసంఘం అధ్యక్షులు శ్రీ లక్ష్మణరావు వినతి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నరసాపురం, ఆగస్టు 19 — పురపాలక సంఘం ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచుకోవడం కోసం ఫెర్రీని తమకు బదలాయించే సమస్యను పరిశీలించవలసినదిగా మొన్న స్థానిక మునిసిపల్ కౌన్సిల్ చైర్మన్ శ్రీ చెరుకూరి లక్ష్మణరావు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి శ్రీ తోట రామస్వామిని అభ్యర్థించారు.

జిల్లా రోడ్డునుంచి పురపాలక సంఘానికి వప్పగించిన 12 పాఠశాలలకు ప్రభుత్వం పూర్తిగా గ్రాంటులను మంజూరు చేసేట్టు తోడ్పడవలసినదిగా శ్రీ చెరుకూరి లక్ష్మణరావు మంత్రిని కోరారు.

శ్రీ తోట రామస్వామికి మొగల్తూరు పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ చేగొండి సత్యనారాయణమూర్తి ప్రభృతులు స్వాగతం పలికారు.

మంత్రి శ్రీ రామస్వామి మాట్లాడుతూ ఫెర్రీ విషయంలో గోదావరి ఈవల ఒడ్డు ఆదాయం పురపాలక సంఘానికి అవలి ఒడ్డు ఆదాయం పశ్చిమగోదావరి పంచాయతీకి చెందడం న్యాయమని తమ అభిప్రాయం వెలిబుచ్చారు.

మంత్రి విద్యాగ్రాంటు గురించి మాట్లాడుతూ, పంచాయతీరాజ్ వారు పంచాయతీ సమితులు, జిల్లా పరిషత్తులకు పూర్తిగా విద్యాగ్రాంటులను మంజూరుచేస్తున్నారని, పురపాలక సంఘంవారి విషయంలో కూడా అలాగే చేయడం న్యాయమని, తాము ఈ విషయం గురించి సంప్రతింపదగలమని చెప్పారు.

మంత్రి శ్రీ ఆంతర్వేది లక్ష్మీనరసింహస్వామిని సందర్శించి ఇక్కడకు వచ్చారు.

మంత్రి వెంట శాసనసభ్యులు శ్రీ నయినాల గణేశ్వరరావు, పాత గన్నవరం పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ చోళ్ళ సత్యనారాయణమూర్తి, శ్రీ రుద్రరాజు, శ్రీ బెల్లంకొండ శ్రీరాములు ప్రభృతులు వున్నారు.

మంత్రి గౌరవార్థం చైర్మన్ శ్రీ లక్ష్మణరావు తమ ఇంట అల్పాహారవిందు చేశారు.

నాటక ప్రదర్శనం

విజయవాడ, ఆగస్టు 19 — ఆంధ్రప్రదేశ్ నాట్యసంఘం ఆధ్వర్యాన హైదరాబాద్ రవీంద్ర భారతిలో ఓజయవాడ నవకళావనికి చెందిన శ్రీ ఎం. సత్యనారాయణ బృందంవారు శ్రీ విన్నకోట రామన్న ఎంకతులు దర్శకత్వాన 21వ తేదీ సాయంత్రం 6.30 గంటలకు "సంభవామి యుగే యుగే" నాటకాన్ని ప్రదర్శిస్తారు.

కోదాడులో కళాశాల స్థాపన

భవనం నిర్మాణానికి కేంద్ర మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్‌చే శంకుస్థాపన

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

కోదాడు, ఆగస్టు 19 — ఏర్పాటైన రెండునెలల కాలంలోనే కోదాడులో కాలేజీకి అవసరమైన నిధులను సేకరించగలిగిన వివేకానంద విద్యా సమితి కృషి పట్ల ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రశంసించారు.

కాలేజీ భవనాలు, విద్యార్థినీగృహాలు, హాస్టల్ భవనాల నిర్మాణం నిమిత్తం 41 ఎకరాల భూమిని ప్రభుత్వం కేటాయించింది.

కాలేజీ భవనాల నిర్మాణానికి కేంద్ర ఆహార, వ్యవసాయమంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ శంకుస్థాపన చేశారు.

సమర్థవంతమైన ప్రాథమిక, సెకండరీ యూనివర్సిటీ విద్యకు విద్యార్థులను అందజేయడమే సొసైటీ లక్ష్యంగా సొసైటీ కార్యదర్శి, శాసన సభ్యుడు శ్రీ అక్కిరాజు వాసుదేవరావు తెలియజేశారు.

విద్యాభివృద్ధి నిమిత్తం భూమి రూపేణా పెద్ద మొత్తంలో విరాళాలనివ్వడానికి తెలంగాణా ప్రాంతంలో ఇద్దరు మహిళలు ముందుకు రావడం బహుశా ఇదే ప్రథమం.

నాగార్జునసాగర్ ఎడమకాల్వ కింద లక్ష రూపాయల విలువచేసే 32 ఎకరాల భూమిని గణపవరం గ్రామానికి చెందిన శ్రీమతి కొండపల్లి రాఘవమ్మ రంగారావు విరాళంగా ఇచ్చారు.

శ్రీమతి కోదాటి కమలమ్మ రాఘవరావు రు 50 వేల విలువచేసే 24 ఎకరాల భూమిని విరాళంగా ఇచ్చారు.

శ్రీ రంగారావును 1948 లో కమ్యూనిస్టులు హత్యగావించారు.

బందరులో సంస్కర్త శ్రీ హెలోనెస్ మృతి

కారులో కూర్చునే హఠాత్తుగా కన్నుమూసిన వైనం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

బందరు, ఆగస్టు 19 — ప్రముఖ మత సంస్కర్త, అనాథ శరణాలయం అధ్యక్షులు, మానవతావాది, సాంఘిక సేవకులు శ్రీ ఎ. ఐ. హెలోనెస్ ఇటీవల హఠాత్తుగా మృతిచెందారు

ఇంటివద్ద నుంచి కారులో బయలుదేరి పుస్తకం మరచిపోయి తిరిగి ఇంటికి వచ్చి కారు స్టీరింగుదగ్గరే కూర్చుని, కుర్రవానిని పుస్తకం తెమ్మనమని ఇంట్లోకి పంపారు. కుర్రవాడు పుస్తకం తీసుకువచ్చేసరికే అయిదు నిమిషాలలో కారులో కూర్చున్న వారు కూర్చున్నట్టుగానే మృతి చెందారు.

తల్లి దండ్రులు లేని 120 మంది అనాథ బాలబాలికలను ఆయన తన ఇంట్లో పెంచుతూ, వారికి చదువు చెబుతున్నారు.

ప్రతిరోజు పేదలకు గోధుమలు, పాలు పండి, నెయ్యి ఏ. చుకుంటేవారు.

ఆయన మృతికి పురపాలక సంఘం సంతాప తీర్మానం చేసినది.



ఉపాధ్యాయుల ఉద్యోగ విరమణ వయస్సు

60 సంవత్సరాలుగా వుంచవలెనని విజయవాడలో టీచర్ల సభ విజ్ఞప్తి

విజయవాడ, ఆగస్టు 19 —

ఉపాధ్యాయుల ఉద్యోగ విరమణ వయస్సును 60 సంవత్సరాలుగా నిర్ణయించవలెనని ఇక్కడ జరిగిన టీచర్ల సభ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినది.

విద్యార్థులలో క్రమశిక్షణ, విద్యాస్థాయి పెరగడానికి వీలుగా ప్రాథమిక పాఠశాలలో 1.20, ఉన్నత పాఠశాలలలో 1.30 గా ఉపాధ్యాయ, విద్యార్థుల నిష్పత్తిని వుంచి, శిక్షణ పొంది నిరుద్యోగులుగా వున్న యువకులకు ఉద్యోగ వసతిని కలుగచేయవలెనని కూడా వీరు అభ్యర్థించారు.

ఉద్యోగ విరమణ చేసేప్పుడు ఇతర శాఖలలోని ఉద్యోగులకు ఇచ్చేట్టు గ్రాట్యుయిటీ ఇవ్వవలెనని, పెన్షన్ సౌకర్యాలను మెరుగుపరచవలెనని వారు కోరారు.

ఉపాధ్యాయుల పిల్లలకు ప్రాథమిక దశ నుంచి కళాశాల విద్యవరకు ఎట్టి విబంధనలు లేకుండ ఉచిత విద్యా సౌకర్యాలను కలుగచేయవలెనని, ఉపాధ్యాయులందరకు గృహ వసతిని కలుగ చేయవలెనని వారు సూచించారు.

కృష్ణాజిల్లా జాతీయోపాధ్యాయ సంఘం, జిల్లా టీచర్సు గిల్డు కార్యకర్తల ఆధ్వర్యపర సంయుక్త సభ జిల్లా గిల్డు ప్రెసిడెంటు శ్రీ ఎం. వి. కృష్ణారావు అధ్యక్షతన జరిగినది. శ్రీ పొందూరి వెంకటేశ్వరరావు ప్రార్థన చేశారు.

విజయవాడ జాతీయ ఉపాధ్యాయ సంఘం కార్యదర్శి శ్రీ పిళ్ళా వెంకటేశ్వరరావు సభను ప్రారంభించారు.

శాసనమండలి సభ్యులు శ్రీ కొల్లూరు కోటేశ్వరరావు, శ్రీ మన్నవ గిరిధరరావు ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న క్లిష్ట పరిస్థితులను తక్కడిద్దడానికి శాసనమండలిలోను, వెలుపల కృషి చేయగలమని వాగ్దానం చేశారు

విజయవాడ జాతీయ ఉపాధ్యాయసంఘం అధ్యక్షులు శ్రీ ఎం. అప్పయ్య, ప్రముఖ కార్యకర్త శ్రీ పెరవలి బుచ్చయ్య, జిల్లా జాతీయ ఉపాధ్యాయ సంఘం నిర్మాలులు శ్రీ సూరఎనేని శేషగిరిరావు, శ్రీ మందా ఆశీర్వాదం తదితర పెద్దలు కూడా సభలో ఉపన్యసించారు.

పట్టణ జాతీయ ఉపాధ్యాయ సంఘం సంయుక్త కార్యదర్శి శ్రీ లింగాల సుందరం వందన సమర్పణం చేశారు.

ముఖ్యమంత్రితో సమావేశం

ఉపాధ్యాయుల ఉద్యోగ విరమణ వయస్సును 60 సంవత్సరాలుగా నిర్ణయించవలసినదిగా కోరుతూ కృష్ణాజిల్లా జాతీయ ఉపాధ్యాయ సంఘం, విజయవాడ పట్టణ జాతీయ ఉపాధ్యాయ సంఘం, జిల్లా టీచర్సు గిల్డు ప్రతినిధులు; శాసన మండలి సభ్యులు శ్రీ డి. ఎస్. సుబ్రహ్మణ్యం, శ్రీ కొల్లూరి కోటేశ్వరరావు, శ్రీ మన్నవ గిరిధరరావు విన్న ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిని కలుసుకొని విజ్ఞప్తి చేశారు.

ఈ విషయమై చర్చించడానికి 22 వ తేదీన హైదరాబాద్ రావలసిదిగా వారికి ముఖ్యమంత్రి సూచించారు.

విద్యాశాఖామంత్రి శ్రీ పి.వి. నరసింహారావునుకూడా ఆ రోజున కలుసుకోవలెనని శాసనమండలి ఉపాధ్యాయ ప్రతినిధులు నిశ్చయించారు.

అత్తలూరులో హరిజన కాలనీ

శ్రీ మేడూరి నాగేశ్వరరావుచే ప్రారంభోత్సవం

త్యాళ్ళూరు, ఆగస్టు 19 — ఇటీవల గుంటూరు జిల్లా త్యాళ్ళూరు పంచాయతీ సమితికి చెందిన అత్తలూరులో వంద హరిజన కుటుంబాలకు 17.28 ఎకరాలలో 39 వేల రూపాయల ఖర్చుతో నిర్మించిన "శ్రీ రామస్వామిరెడ్డి నగర్" కాలనీకి జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ మేడూరి నాగేశ్వరరావు ప్రారంభోత్సవం చేశారు

అడేరోజున, అత్తలూరులో 68 వేల రూపాయలు వెచ్చించి నిర్మించిన ప్రాథమిక ఆరోగ్యకేంద్రం భవనానికి కూడా శ్రీ మేడూరి నాగేశ్వరరావు ప్రారంభోత్సవం చేశారు.

సభకు శాసన సభ్యులు శ్రీ గణపా రామస్వామి రెడ్డి అధ్యక్షత వహించారు.

త్యాళ్ళూరు సమితి అధ్యక్షులు శ్రీ నూతలపాటి హనుమంతరావు శ్రీ నాగేశ్వరరావుకు, శ్రీ రామస్వామిరెడ్డికి నూతన వస్త్రాలను బహూకరించారు.

రాజుపాలెం సమితి అధ్యక్షులు శ్రీ యర్రెద్దు నాగిరెడ్డి హరిజనులకు పట్టాలను బహూకరించారు.

పిరంగిపురం సమితి అధ్యక్షులు శ్రీ ఒద్దుల కోటిరెడ్డి సభలో ప్రసంగించారు.

చెన్నూరులో రైతు కాంగ్రెసు మహాసభ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మంచిర్యాల, ఆగస్టు 19 — ఆదిలాబాద్ జిల్లా చెన్నూరు తాలూకా రైతు కాంగ్రెసు మహాసభ శ్రీ సి. మాధవరెడ్డి అధ్యక్షతన ఇటీవల జరిగినది.

ఈ ప్రాంతంలో ఈ సంవత్సరం వర్షాలు లేనందున దీనిని ఒక ప్రాంతంగా ప్రకటించి శిస్తుమాఫీ చేయవలెనని ఒక వివరణ కార్యక్రమాలను చేపట్టవలెనని ప్రస్తుతం ఒకేసారి రెండు సంవత్సరాల రెవిన్యూ వసూలు చేస్తున్నారని. ఈ పరిస్థితులదృష్ట్యా దానిని నిలిపివేయవలెనని వారు కోరారు.

శ్రీ ఎస్. రామన్న, శ్రీ కె. గోపాలరావు, శ్రీ కె. నారాయణ, శ్రీ రామచంద్రరావు. రైతుల సమస్యల గురించి ఉపన్యసించారు.

శ్రీ దూబగుంట సుబ్రహ్మణ్యం షష్టిపూర్తి సభలో ప్రసంగిస్తున్న డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు

శ్రీ దూబగుంట సుబ్రహ్మణ్యం షష్టిపూర్తి

ఇండియన్ మెడిసిన్ హౌస్ వ్యవస్థాపకులు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, ఆగస్టు 19 — నిన్న విజయవాడ నాగార్జునభవనంలో శ్రీ దూబగుంట సుబ్రహ్మణ్యం షష్టిపూర్తి జరిగినది. ఉదయం ఆరు గంటల మొదలు శాస్త్రవిధిగా కార్యక్రమాలు జరిగిన తరువాత పండిత పురుషోత్తమశాస్త్రిని శ్రీ సుబ్రహ్మణ్యం ఘనంగా పండిత సత్కారం జరిపారు.

సాయంత్రం అయిదు గంటలకు అభినందన సమావేశం జరిగినది. ఈ సమావేశానికి శాసనసభ్యులు డాక్టరు టి.వి.యస్ చలపతిరావు అధ్యక్షత వహించారు. ఆంధ్ర ఆయుర్వేదవిద్యోద్ధారక అధ్యక్షులు డాక్టర్ వై. సూర్యనారాయణరావు ప్రారంభోపన్యాసం చేశారు. ఆహ్వాన సంఘాధ్యక్షులు వైద్యవిద్వాన్ పి. రాఘవేంద్రరావు ఉపన్యాసం తర్వాత అనేకమంది బంధుమిత్రులు వైద్యవిద్వాన్ శ్రీ సుబ్రహ్మణ్యంను సన్మానించారు.

డాక్టరు టి.వి.ఎస్. చలపతిరావు మాట్లాడుతూ చిన్న సంస్థగా ప్రారంభించిన ఈ ఇండియన్ మెడిసిన్ హౌస్ మహాసంస్థగా రూపొందిందంటంలో శ్రీ సుబ్రహ్మణ్యం కృషి వెల్లడవుతుందని ఆయుర్వేద ఇంజక్షనులు ఎరికోరించి ప్రచారం చేయడంలో వీరి ఆయుర్వేద విధానానికి కొత్త మలుపు సృష్టించారని, వీరికృషికి ప్రభుత్వం, ప్రజలు సహకరించి వీరి పరిశోధనకు తోడ్పడాలని కోరారు.

డాక్టర్ వై. సూర్యనారాయణరావు, చక్రవర్తుల నరసింహాచార్యులు, పుల్లా పంతుల గవరయ్య పంతులు, ఎ. సత్యనారాయణ శాస్త్రి, కంభంమెట్టు విష్ణువర్ధనరావు, వి. వి. సుబ్రహ్మణ్యం, వి. వెంకటశాస్త్రి, ఎం. వెంకటేశ్వరరావు, వై.వి. యస్. మోహన్, కె. వి. యస్, అవధాన్లు, నోరి వెంకటేశ్వర శాస్త్రి ఎస్. వెంకటేశ్వర్లు, ఉత్తదండ్ సుబ్బారావు, తమ గౌరవపూర్వక అభినందనలు తెలిపారు. శ్రీ దూబగుంట లక్ష్మీనారాయణ దూర ప్రాంతాల నుంచి వచ్చిన సందేశాలు చదివి వినిపించారు.

శ్రీ దూబగుంట రాధాకృష్ణమూర్తి వందనసమర్పణతో సభ ముగిసినది.

తదుపరి శ్రీ దత్తాడ పాండురంగరాజు వయోలిన్ కచేరి, కుమారి నాగప్రసూన, చంద్రస్మృతి భరత నాట్యం జరిగాయి.

తెనాలిలో అధికారుల క్లబ్బుకు నూతన కార్యవర్గం ఎన్నిక

తెనాలి, ఆగస్టు 19 — స్థానిక అఫిషియల్స్ క్లబ్బు సర్వసభ్య సమావేశం శ్రీ యడ్లపాటి వెంకటరావు అధ్యక్షతన జరిగినది నూతన సంవత్సరానికి ఈ కింది వారిని కార్యవర్గానికి ఎన్నుకొన్నారు;

శ్రీ మహమ్మద్ జఫర్ కిన్నీ అధ్యక్షులు, శ్రీ ఐ. నరసింహారావు ఉపాధ్యక్షులు శ్రీ గంటి గోపాలం కార్యదర్శి. సర్వశ్రీ కె. గోపాలకృష్ణ గోఖలె, వి. సుబ్బారావు, ఆర్. రసంజయరావు, యడ్లపాటి వెంకట్రావు యడ్లపాటి ఉమా మహేశ్వరరావు, దావులూరి రామమోహనరావు — సభ్యులు.

యువతరంలో పెచ్చు పెరుగుతున్న అతి నాగరికత

సంస్కృతిని మరుగు పరచగలదని అమరావతి సభలో హెచ్చరిక

అమరావతి, ఆగస్టు 19 — గుంటూరు జిల్లా అమరావతిలో ముదునూరు సోదరులు నిర్వహిస్తున్న "శాంతి నిలయం" అధ్యయన మొన్న అమరేశ్వరాలయంలో సభ జరిగినది. సభకు డాక్టరు ముక్కామల శేషగిరిరావు అధ్యక్షత వహించారు.

స్థానిక ఉన్నత పాఠశాల తెలుగు పండితులు శ్రీ దీవి దీక్షితులు వ్రాసిన 'వజగిళ్ళు' కథల పుస్తకాన్ని శ్రీ అడ్డుమిల్లి పూర్ణచంద్రరావు ఆవిష్కరించారు. గ్రంథకర్తసు, ఆవిష్కర్తసు శ్రీ పారేపల్లి నాగేశ్వరరావు సూతిన వస్త్రాలతో సత్కరించారు.

ఆర్. వి. వి. ఎన్. కాలేజి ఆంగ్లోపన్యాసకులు శ్రీ కె. తిరుపతిరాయుడు మాట్లాడుతూ ఏ జాతి నాగరికత అయినా ఆ జాతి సంస్కృతిలో ఆధారపడి అభివృద్ధి చెందవలెనే కాని, దానిమీద ఆధిక్యం చెలాయించకూడదని, అలా వుండే ఏ జాతి కూడా మంచి చరిత్రను సృష్టించుకోలేదని వక్కాణించారు. నేటి యువతరంలో పెరుగుతున్న అతినాగరికతవల్ల మన సంస్కృతి మరుగనపడుతున్న వాస్తవాన్ని ప్రతి విద్యావంతుడు గమనించవలెనని ఆయన కోరారు.

గుంటూరు ఎ. సి. కాలేజీ లెక్చరరు శ్రీ అనిల్‌కుమార్ ఉపన్యసిస్తూ యువతరం భవిష్యత్తు సంకియాత్మకంగా తయారు కావడానికి మూలం మన విద్యా విధానంలో ఉన్న లోపాలే నన్నారు.

శ్రీ ముదునూరు రామారావు రేపటి పౌరులైన నేటి నిరంజీవుల వయసైపై ప్రతిభక్తి శ్రద్ధ తీసికొనవలసిన అవసరాన్ని సభకు విజ్ఞప్తి చేశారు.

సభాధ్యక్షులు తమ ప్రసంగంలో విద్యా సంస్థల నిర్వాహకులు జాతి సౌభాగ్యాన్ని తీర్చిదిద్దే విద్యా పద్ధతులను తప్పకుండా దోహదం చేయవలెనన్నారు.

శ్రీ దీవి దీక్షితులు ఉచిత రీతిన తమ కృతజ్ఞతలను వెల్లడించారు.

భారతీయ విజ్ఞాన పరిషత్తువారు రూపకాన్ని ప్రదర్శించారు.

పామర్రులో ఇరువురు దొంగల పట్టివేత

ముద్దాయిలకు జైలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పామర్రు, ఆగస్టు 19 — ఇక్కడకు ఎనిమిది మైళ్ళ దూరాన గల కూచిపూడి సినిమాహాలు ఆవరణంలోనిసోడాబడ్డీలాలకు నిలిండరు, మిషను దొంగిలించి, బజారులో వసలివున్న రిక్షాలో వేసుకుని, విజయవాడ డ్రయివరు పేటకు చెందిన ఎలిశెట్టి భాస్కరరావు అనే వనరాజు, విజయవాడ భాస్కరరావు పేటకు చెందిన గుంజే చెన్నయ్య కుమారుడు గురవయ్య పామర్రు నుంచి వెడుతున్న సందర్భంగా పామర్రు పోలీసులు అనుమానించి అరెస్టు చేశారు.

ముద్దాయిలను గుడివాడ అడిషనల్ జుడిషియల్ ఫస్టుకాసు మేజిస్ట్రేటు ముందు హాజరుపర్చగా మేజిస్ట్రేటు శ్రీ ఎస్. పి. బుడన్ సాహెబ్ విచారించి. ముద్దాయిలకు సంవత్సరం కఠిన జైళ్ళశిక్షలు విధించారు.

కేసును పామర్రు పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ వి. గంగరాజు దర్యాప్తు జరిపారు

మంగళగిరిలో ప్రముఖ కాంగ్రెసువాది మృతి

మంగళగిరి, ఆగస్టు 19 — స్థానిక ప్రముఖ కాంగ్రెసువాది శ్రీ దామర్ల జాతయ్య నిన్నసాయంత్రం ఇక్కడ మృతి చెందారు.

ఈయన స్వాతంత్ర్య పోరాట కాలంలో పట్టణ కాంగ్రెసు కార్యదర్శిగా చాలా కాలం పనిచేశారు. స్థానిక సి. కె. హైయ్యర్ సెకండరీ స్కూలు కమిటీ సభ్యులు.

ఈయనకు నలుగురు ఆడ పిల్లలు, ముగ్గురు కుమారులు, భార్య ఉన్నారు. వయస్సు 45 సంవత్సరాలు.

శ్రీ పి. సన్యాసిలింగం మృతి

తాడేపల్లిగూడెం, ఆగస్టు 19 — స్వర్ణ కారసంఘం మాజీ అధ్యక్షులు శ్రీ పట్నాల సన్యాసిలింగం కాశీలో మరణించారు. ఆయన గౌరవార్థం మొన్న ఇక్కడ అన్ని బంగారు దుకాణాలను మూసివేశారు.

శ్రీ సన్యాసిలింగం గుణగణాలను ప్రశంసిస్తూ పలువురు ప్రసంగించారు.



విజయవాడ మాంటిస్సోరి హైస్కూలులో స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో బాలబాలికల విన్యాసాలు

గ్రూప్ అసిస్టెంట్ల సర్వీసు పరిగణన

వారి ప్రమోషన్లకై కూడా పంచాయతీ ఎగ్జిక్యుటివ్ ఆఫీసర్ల సంఘం విజ్ఞప్తి

విజయవాడ, ఆగస్టు 19 — గ్రూప్ అసిస్టెంట్ల సర్వీసును ఎగ్జిక్యుటివ్ ఆఫీసర్ల సర్వీసుకింద పరిగణించి, వారికి కూడా ప్రమోషన్లను ఇవ్వవలెనని ఇటీవల ఇక్కడ జరిగిన ఆంధ్రప్రదేశ్ గ్రామ పంచాయతీ ఎగ్జిక్యుటివ్ ఆఫీసర్ల సంఘం కార్యవర్గ సమావేశం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

రాష్ట్ర సంఘం ప్రెసిడెంటు శ్రీ వి. వి. రామరాజు అధ్యక్షతన విజయవాడ డివిజనల్ పంచాయతీ ఆఫీసరు కార్యాలయంలో సమావేశం జరిగినది

వివిధ జిల్లాలనుంచి కార్యవర్గం సభ్యులు కార్యకర్తలు పెద్దసంఖ్యలో సమావేశానికి హాజరయ్యారు.

సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ కె. గోవర్ధనగిరి ప్రసాద్ పంచాయతీరాజ్‌లో కొత్తగా కమిషనరు పదవిని ఏర్పాటు చేసినందున, ఆయనను పంచాయతీ ఎగ్జిక్యుటివ్ ఆఫీసర్ల సర్వీసు కండిషన్లు, ప్రమోషన్ల గురించిన పరిస్థితులను సమగ్రంగా వివరించడానికి రాయదారవర్గం వెళ్ళవలసిన అవసరాన్ని వివరించారు.

సర్వశ్రీ వి. వి. రామరాజు. టి. దేవరాజనుడి, ఆంజనేయగుప్త, కె. జి. జి. ప్రసాద్, శ్రీనివాసరావు, బి. శ్రీరాములు, కె. ఎన్. మల్లేశ్వరరావును ఈ రాయదారవర్గ సభ్యులుగా ఎన్నుకొన్నారు.

రాష్ట్ర మహాసభలను కర్నూలు జిల్లాలో జరపడానికి ఆ జిల్లా సంఘంలో సంప్రతించి తగు ఏర్పాట్లు చేయడానికి సంఘం ఉపాధ్యక్షులు శ్రీ ఆంజనేయ గుప్తకు అధికారమిచ్చారు.

పేకమిటీ నిర్ణయాల గురించి ప్రభుత్వం వారితో సంప్రతింపవలెనని కూడా వారు నిర్ణయించారు.

తోటవారిపాలెం కాల్వలకు అడ్డీలు

రైతులమధ్య కొట్లాట: ఆసుపత్రిలో ఒకని మృతి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

చీరాల, ఆగస్టు 19 — ఇక్కడకు రెండు మైళ్ళ దూరాన వున్న తోటవారిపాలెం పంపింగ్ పథకం కింద గల టూములకు గత నెల రోజులనుంచి సరిగా నీరు అందడం లేదని, వేసిన నాట్లు ఎండిపోవడం, పండలాది ఎకరాలలో అసలు నాట్లు పడకపోవడం వల్ల రైతులు ఆందోళనపడుతూ, ఈ విషయాన్ని పది రోజుల క్రితం శాసనసభ్యులు శ్రీ ప్రకాశం కోటయ్యద్వారా జిల్లాకలెక్టరుకు, ఇంజనీర్లకు విజ్ఞప్తులను అందచేశారు.

అయితే, తగు శ్రద్ధవహించని కారణంగా నీటి పారుదలలో ఎలాంటి మార్పు కనపడలేదు.

ఈ పరిస్థితిని గత వారంలో దామర్ల సబ్ డివిజనల్ ఆఫీసరు శ్రీ రెడ్డి దేవి నూతల మొదలు కాలువ చివర కొత్తపేట వరకు పరిశీలించారు. అయినా నీటి వరవడిలో మెరుగుదల లేదు.

ఇందువల్ల రైతులు ఎక్కడి కక్కడ కాలువలకు అడ్డీలను వేయడం, మరొకరు వచ్చి దానిని తీయడం వలన చిన్న చిన్న తగాదాలు జరుగుతూనే ఉన్నాయి.

ఇటీవల తోటవారిపాలెం రైతులు ఒకటవ నెంబరు సైడ్ కాలువకు అడ్డీ వేయడం, దానిని తీసివేయడానికి బర్లవారిపాలెం రైతులు ప్రయత్నించడంలో సుమారు 12 గంటలకు అడ్డీ తీస్తున్న ఒక వ్యక్తిని తోటవారిపాలెంకు చెందిన ఒకరు బరిశెతో పొడవడం జరిగినదట.

పొడిచిన వ్యక్తిని, మరొకరిని పట్టుకొని వెదుళ్ళపల్లి పోలీసులకు వప్పజెప్పడం జరిగినది.

బరిశెపోటు తగిలిన వ్యక్తి పదునాటి ఉదయం చీరాలలోని ప్రభుత్వం ఆసుపత్రిలో మరణ వాఙ్మూలం ఇచ్చిన పిదప చనిపోయాడు.

ఉద్యోగుల భవనం

బందరులో ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

బందరు, ఆగస్టు 19 — తూర్పు కృష్ణాజిల్లాలోని ప్రభుత్వం నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘంవారు 25 వేల రూపాయల ఖర్చుతో తమ సంఘం భవనాన్ని నిర్మించుకున్నారు.

జిల్లా రెవిన్యూ ఆఫీసరు శ్రీ వి. వి. రామారావు ఇటీవల ఆ భవనానికి ప్రారంభోత్సవం కావిస్తూ సంఘం సభ్యులు పట్టుదలను అభినందించారు.

కార్యదర్శి శ్రీ జి. దానియేలు శ్రీ వి. వి. రామారావుకు స్వాగత వచనాన్ని సమర్పించారు.

రాష్ట్ర సంఘం ప్రెసిడెంటు శ్రీ వి. భద్రయ్య సభకు అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు జి.వి.వి. సుబ్బరాయశాస్త్రి, వి.వి.ఎస్. సోమయాజులు, వి. పి. వి. నాగేశ్వరరావు సంఘం అభివృద్ధిని కొనియాడారు.

శ్రీ ఎస్. రామారావు వందనసమర్పణం కావించారు.

ఈ సందర్భంగా రెండు పేల ముంది పేదలకు అన్నదానం చేశారు.

తెనాలిలో ప్రకృతి చికిత్సాలయం

తృతీయ వార్షికోత్సవం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తెనాలి, ఆగస్టు 19 — స్థానిక శ్రీశంకర యోగ వ్యాయామ ప్రకృతి చికిత్సాలయం తృతీయ వార్షికోత్సవం ఇటీవల శ్రీ దిగుమర్తి పుల్లయ్య అధ్యక్షతన జరిగినది.

శ్రీ పుచ్చా వెంకట్రామయ్య ప్రకృతి వైద్యం విశిష్టతను, తమ అనుభవాలను వివరించారు.

శ్రీ వెంకట్రామయ్య తమ ప్రసంగంలో ఉదయంనుంచి సాయంత్రం వరకు రెండు శేర్ల నీరు త్రాగవలెనని, ప్రతి రెండు గంటలకు గ్లాసెడు నీరు త్రాగవచ్చునని, మధుమేహం, అజీర్తిరోగం, జ్వరం మొదలయిన కొన్ని వ్యాధుల వివరణకు ఈ వైద్యం ఉపకరిస్తుందని, రోగాలు రాకుండా వుండడానికి ఈ వైద్యానికి ప్రాధాన్యం వున్నదనిచెప్పి, ఆరోగ్యం పొందడానికి సహజమైన ధర్మాలను అవలంబించవలసినదిగా విజ్ఞప్తి చేశారు.

డాక్టరు వాడపల్లి మురహరిరావు ప్రసంగిస్తూ, ప్రకృతి వైద్యానికి ఈ చికిత్సాలయంద్వారా శ్రీ సాంబశివరావు చేస్తున్న కృషి, సేవలను ప్రశంసించారు.

శ్రీ బొడ్డపాటి సుబ్బారావు, శ్రీ ముక్కామల సూర్యప్రకాశరావు కూడా మాట్లాడిన పిదప శ్రీ సాంబశివరావు వందన సమర్పణం చేశారు.

చికిత్సాలయానికి చెందిన శ్రీ పెనుగొండ రంగారావు, శ్రీ రెడ్డి శివరావు అనాలు. స్థానిక శ్రీ లక్ష్మీ నృసింహ వ్యాయామశాలకు

విపణి వీధి

బులియన్ మార్కెట్

విజయవాడ, ఆగస్టు 19—

కిలో 1 కిలోగ్రామ్	538.00
10 గ్రాములు	5.40

కొబ్బరికాయలు (1000)

విజయవాడలో	330.00
పాలకొల్లులో	330.00
అమలాపురంలో	300.00

ధాన్యం (కొత్తవి)

అక్కుపట్ల	68.00
నెంబర్లు	76.00

బియ్యం (కొత్తవి)

అక్కుపట్ల	107.00
నెంబర్లు	120.00

అపరాలు

కందులు	120.00
మినుములు	143.00
పెసలు	125.00
శనగలు	110.00
పేరుశనగ నూనె	335.30

హైదరాబాద్ ధరవరలు

హైదరాబాద్, ఆగస్టు 19—

శ్రీ కె. జయప్రకాష్ రామ్ అండ్ కో వారి వద్ద నేటి ధరవరలు ఈ విధంగా ఉన్నాయి. ఫోన్ : నెం. (43989)

(ధరలు 100 కె. జి. లకు)

తెల్ల జొన్నలు	90.00 103.00
తప్పి జొన్నలు	75.00 76.00
పచ్చ జొన్నలు	82.00 93.00
పసుపు	450.00 520.00
కందులు	114.00 120.00
ఎర్ర కందులు	114 00 115.00
పెసలు	120.00 125.00
మినుములు	140.0 145.00
శనగలు	105.00 106.00
ఉలవలు (నల్లవి)	82.00 84.00
బెల్లం	160.00 200.00
తైదులు	68.00 70.00
మొక్క జొన్నలు	72.00 74.00
మిరపకాయలు	160.00 200.00
చింతపండు	116.00 195.00
ఉల్లిగడ్డలు	66.00 72.00
గోధుమలు (వర్ణతి)	130.00 132.00
మక్క గోధుమలు	105.00 108.00
కుసుమలు	85.00 90.00
నువ్వులు	175.00 200.00
ఇలాతిపలుకులు-చిన్నవి	— —
ఇలాతిపలుకులు-పెద్దవి	190.00 195.00
ఆముదాలు	105.00 106.00
వత్తి గింజలు	75.00 85.00
పెద్ద కందివప్పు	165.00 170.00
చిన్న కందివప్పు	158.00 160.00
మినప్పప్పు	185.00 193.00
పెసరపప్పు	165.00 170.00
శనగపప్పు	125.00 126.00
నిరిశనగ పప్పు	166.00 168.00
ధనియాలు	157.00 170.00
ఇలాతికాయ	100.00 105.00



గవర్నరు శ్రీ ఖందూభాయ్ దేశాయి మొన్న కాకినాడలో ప్రారంభోత్సవం జరిపిన మూడు అంతస్తుల ప్రభుత్వ ఆస్పత్రి భవనం

ప్రస్తుత సంవత్సరం ఖరీఫ్ పంట స్థితి

వ్యవసాయ వాతావరణ పరిశోధక శాఖ సమీక్ష

న్యూఢిల్లీ, ఆగస్టు 19—దేశంలోని అనేక ప్రాంతాలలో ఒక ప్రక్కన వరదలు రావడం, మరి ఒక ప్రక్కన వర్షాభావం ఏర్పడిన పరిస్థితంగా ఖరీఫ్‌పంట దాగా దెబ్బతినవచ్చునని తెలుస్తున్నది.

వ్యవసాయ వాతావరణ పరిశోధనశాఖ, ఈనెల ప్రారంభంవరకు దేశంలోని వర్షపాతం ప్రాతిపదికపై చేసిన సమీక్షను బట్టి ఇది వెల్లడైంది.

అయితే, మొత్తంమీద పంటపరిస్థితి "సంతృప్తికరం"గావుండవచ్చునని ఆ సమీక్ష తెలియజేసింది.

మద్రాసు, గుజరాత్, పశ్చిమ రాజస్థాన్, ఆంధ్రప్రదేశ్‌లోని రాయలసీమ వర్షాభావానికి గురైనట్టు సమాచారం అందింది. అస్సాం, బీహార్, పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్‌లోని తూర్పు ప్రాంతం, పంజాబ్, హర్యానా, తూర్పు రాజస్థాన్, కేరళ రాష్ట్రాలు వరద ప్రమాదానికు గురైనాయి

గుజరాత్‌లో ఇటీవల వరదలు రావడం మూలంగా ఆ సమితిలో పేర్కొనబడలేదు.

కోస్తా ఆంధ్రప్రదేశ్‌లో, వరినాట్లు కొంతవరకు ఆలస్యంగా పడినప్పటికీ, ఖరీఫ్ పంట సంతృప్తికరంగా ఉందని ఆ సమితిలో తెలియజేయబడింది.

జూన్, జూలై నెలలలో అత్యధిక వర్షపాతం పశ్చిమ బెంగాల్, బీహార్, హర్యానా, పంజాబ్, కేరళ, జమ్మూ-కాశ్మీర్, తూర్పు రాజస్థాన్ రాష్ట్రాలలో పడినట్టు ఆ సమీక్ష తెలియజేసింది.

గుజరాత్ వరదలలో 30 కోట్లు నష్టం

జనసంఘం నాయకుని అంచనా

ప్రమాదాన్ని ధైర్యంగా ఎదుర్కొన్నందుకు రాష్ట్రపతి ప్రశంస

బొంబాయి, ఆగస్టు 19—

దక్షిణ గుజరాత్‌లో ఇటీవల వచ్చిన వరదల మూలంగా కనీసం ముప్పయి కోట్ల రూపాయల మేరకు నష్టం జరిగిఉంటుందని జనసంఘం పార్టీ కార్యదర్శి శ్రీ జగన్నాథరావుజోషి నిన్న ఇక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు

శ్రీ జోషీ, తన సహచరుడు శ్రీ దీప్ ప్రకాశ్ త్యాగిరో కలసి వరద ముంపుకు గురైన ప్రాంతాలలో పర్యటించితిరిగి వచ్చిన తరువాత పై విషయం తెలియజేశారు.

సూరత్‌లోని సిల్కు మిల్లులు 41 లక్షల రూపాయలు, నవసారిలోని వెండి ఖర్మాగారానికి ఎనిమిదు లక్షల రూపాయల నష్టం జరిగినట్టు శ్రీ జోషి చెప్పారు. లక్ష ఎకరాలకు పైగా ఉన్న భూములలోని పైరులు, తోటలు కొట్టుకుపోయాయని, కొన్ని గ్రామాలు కూడా పూర్తిగా కొట్టుకుపోయాయని ఆయన తెలియజేశారు.

తపతి వరదను గురించి సూరత్ కలెక్టరుకు మహారాష్ట్ర అధికారులు తగిన సమయంలో హెచ్చరించారని, కాని, స్థానికాధికారులు ఆ ప్రమాదాన్ని గురించి ప్రజలను హెచ్చరించడంలో విఫలమైనారని, "తీవ్రమైన ఈ పొరపాటుపై" పూర్తిగా విచారణ జరిపించాలని, అందుకు సంబంధించిన అధికారులను శిక్షించాలని ఆయన కోరారు.

వరద ముంపుకు గురయ్యే ప్రాంతాలలో వంతెల భీమా పద్ధతి ఏర్పాటు చేయాలని, నర్మద, తదితర చిన్న నదులపై ఆనకట్టలు నిర్మించాలని, వరద ప్రమాదంలో సహాయ పడడానికి "వరద రక్షణ దళాలను" ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు.

అంతకుముందు బరోడాలో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ శ్రీ జోషి, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తీసుకొన్న సహాయక కార్యక్రమాలపట్ల తమ సంతృప్తిని ప్రకటించారు.

రాష్ట్రపతి ప్రశంస

గత కొద్ది రోజులలోను తీవ్రంగా వచ్చిన వరదలను ధైర్యంగా ఎదుర్కొన్నందుకు గుజరాత్ ప్రజలను రాష్ట్రపతి శ్రీ జాకిర్ హుస్సేన్ కొనియాడారు.

రాష్ట్రపతి గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ హితేంద్ర దేశాయికి వ్రాసిన లేఖలో "గుజరాత్‌కు చేసే పూర్తి సహాయంలో ఏదీ అడ్డం రావడానికి తాము అంగీకరించబోమని" హామీ నిచ్చారు.

ఎగ్జిమ్ రైల్వే జనరల్ మేనేజరు శ్రీ జి. ఎస్. ఖోస్లా వందొమ్మిదివేల రూపాయల చెక్కును రైల్వేశాఖ మంత్రి శ్రీ సి. ఎమ్. పూనచాకు రైల్వే మంత్రి సహాయనిధికిగాను మొన్న బొంబాయిలో సమర్పించారు.

వరద బాధితులైన రైల్వే ఉద్యోగుల కుటుంబాలకు సహాయంగా ఖర్చుపెట్టడానికిగాను మంత్రి తిరిగి ఆ చెక్కును శ్రీ ఖోస్లాకు యిచ్చారు. రైల్వేమంత్రి సహాయ నిధి నుంచి మరికొంత సహాయం వంపిస్తానని కూడా ఆయన హామీ నిచ్చారు.

అరు వందలకుపైగా రైల్వే ఉద్యోగుల కుటుంబాలు వరద ముంపుకు గురైనాయి. సుమారు రెండున్నర లక్షల రూపాయల ఆస్తి నష్టమైంది.

ఎగ్జిమ్, కేంద్ర రైల్వేల జనరల్ మేనేజర్లు, ఇతర ఉన్నతాధికారులు మొన్న ఇక్కడ కేంద్ర రైల్వేమంత్రి శ్రీ పూనచాను కలుసుకొని, వరదమూలంగా రైల్వే మార్గాలకు జరిగిన నష్టాలను, పునరుద్ధరణకు తీసుకుంటున్న చర్యలను గురించి వివరించారు.

బొంబాయి అహమ్మదాబాద్‌ల మధ్య వున్న జాతీయ రహదారిపై రవాణా వెంటనే పునరుద్ధరించబడుతుందని పబ్లిక్ వర్క్సు శాఖ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు నిన్న సూరత్‌లో తెలియజేశారు.

నర్మదాబ్రిడ్జివద్ద వదినగండి పూర్తబడిందని ఆయన చెప్పారు.

భ్రోచ్‌వద్ద నర్మదానది నీటిమట్టం నిన్న సాయంత్రం ఆరు గంటలకు 27.5 అడుగులకు పెరిగినట్టు అహమ్మదాబాద్‌లోని అధికారవర్గాలు తెలియజేశాయి. ప్రమాదస్థాయికి అరడుగుమాత్రం తక్కువ.

ఉత్తరప్రదేశ్‌లో 32 మంది మృతి

ఈ సంవత్సరంలో కురిసిన భారీవర్షాల మూలంగాను, వరదల మూలంగాను ఉత్తర ప్రదేశ్‌లో ఇంతవరకు ముప్పయి ఇద్దరువరదపోయినట్టు ఆ రాష్ట్ర అధికారవర్గాలు నిన్న లక్నోలో తెలియజేశాయి.

వరద మూలంగా నూటపన్నెండు పశువులు కూడా చనిపోయాయి. మూడువేల తొమ్మిది వందల అరవై గ్రామాలలోని సుమారు పది లక్షలమంది ప్రజలు వరద ప్రమాదానికి గురైనారు. ఏడువేల ఇళ్ళు నష్టపోవడం గాని లేక నాశనం కావడం కానీ జరిగిందని ఆ వర్గాలు తెలియజేశాయి.

9.69 లక్షల ఎకరాలు వరదముంపుకు గురైనాయి.

బారాబంకీ, బల్లియా జిల్లాలలోని ఘాగ్రా నది పొంగుతున్నట్టు తెలుస్తున్నది.

పంజాబ్‌లో వరద

కైథాల్ సబ్ డివిజన్‌లో సుమారు పన్నెండు వ్యవసాయ ఖండాలు వరదకు కొట్టుకుపోయినట్టు, 40వేల ఎకరాల ప్రాంతంలోని పైరులు నాశనమైనట్టు నిన్న కైథాల్‌కు అందిన సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది.

కైథాల్ డ్రైనేజ్‌కు పడిన రెండు గండిలను పూడ్చినప్పటికీ పట్టణంలోని అనేక వల్లపు ప్రాంతాలలో రెండు నుంచి మూడు అడుగుల వరకు నీరు నిలచి ఉంది.

వారం రోజులపాటు బైటి ప్రపంచంతో సంబంధాలు తెగిపోయిన కైథాల్ పట్టణానికి యిప్పుడు రోడ్డు రవాణా మార్గం పునరుద్ధరించబడింది.

రోటక్, కర్నాల్ జిల్లాలలో వరద సహాయక కార్యక్రమాలకుగాను 61లక్షల రూపాయలు కేటాయించినట్టు ప్రభుత్వ ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

గుజరాత్ వరదబాధితులకు గోల్డ్‌స్పాట్ యూనిట్ సహాయం

రాజమండ్రి, ఆగస్టు 19—ఇక్కడకు అరు మైళ్ళ దూరాన వేమగిరి వద్ద వున్న సర్వారాయ సుగరు బాటిలింగ్(గోల్డ్‌స్పాట్) యూనిట్ నిబ్బంది ఒకరోజు జీతం రు.1,116 లను గుజరాత్ వరద బాధితుల సహాయ నిధికి ఇచ్చారు.

ఈ మొత్తాన్ని ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీఖందుభాయ్ దేశాయ్ మొన్న అహ్మదాబాద్‌లో సందర్శించిన సందర్భంగా సమర్పించారు.

దేశాభివృద్ధికి సమైక్యంగా కృషి

హైదరాబాద్ సభలో కేంద్ర ఉపమంత్రి శ్రీ సలీం ఉద్బోధ

హైదరాబాద్, ఆగస్టు 19— దేశ ఆర్థికాభివృద్ధికి సమైక్యంగా కృషిచేయవలసిందిగా కేంద్ర న్యాయ, వాక్స్ శాఖల ఉపమంత్రి శ్రీ యూసఫ్ సలీం ఉద్బోధించారు.

ఆజంపురాలోని సి. ఐ. టి. టెంపరన్స్ కాలనీలో "హిందూ — ముస్లిం సమైక్యతా కేంద్రా"నికి నిన్న రాత్రి ప్రారంభోత్సవం చేస్తూ శ్రీ సలీం పై విధంగా అన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ నిర్మాణానికి శాంతియుతమైన వాతావరణాన్ని సృష్టించడం అత్యావశ్యకమని ఆయన అన్నారు.

"హిందూ-ముస్లిం సమైక్యత" గురించి శ్రీ హఫీజ్ అబుల్ యూసఫ్, శ్రీ రహమత్ ఆలీ, శ్రీ కె ఎమ్. ఖాన్, శ్రీ సబీర్ హుస్సేన్, ఆలీ అబ్బాస్ ముసాలీ, సదిక్ దీన్ ప్రభృతులు ప్రసంగించారు.

పి. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ కె. జనార్దనరెడ్డి సమావేశానికి అధ్యక్షత వహించారు. ఇండియాలో రాజకీయ సుస్థిరతకు మత ప్రమేయం లేని రాజ్యాంగమే ఉత్తమమైన మార్గమని ఆయన పేర్కొన్నారు.



అన్నపూర్ణ ఫ్లోర్ మిల్స్

వట్లూరులో 21 వ తేదీన ప్రారంభోత్సవం

ఏలూరు, ఆగస్టు 19— ఇక్కడకు సమీపాన వున్న వట్లూరులో 21 వ తేదీ సాయంత్రం నాలుగుగంటలకు "అన్నపూర్ణ ఫ్లోర్ మిల్సు"కు తణుకు ఆంధ్ర సుగర్స్ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ ముళ్ళపూడి హరిచంద్ర ప్రసాద్ ప్రారంభోత్సవంచేస్తారు.

సభకు "ఆంధ్రజ్యోతి" మేనేజింగ్ డైరెక్టరు శ్రీ కె. ఎల్. ఎన్. ప్రసాద్ అధ్యక్షత వహిస్తారు.

ఈ పిండి మిల్లు యంత్రాలన్నీ హంగెరీకి చెందిన కాంప్లిక్స్ కంపెనీవి. సూపాటిక్, ఆటోమాటిక్, పీటర్‌లెస్ ఫ్లోర్ మిల్లింగ్ విధానాలు ఇందులో వున్నాయి.

రైతుల ఆప్తమిత్రులు



5 H.P. 1500 RPM Diesel engine

మీనన్
ఇంజన్‌లు



6 H.P. 650 RPM Crude Oil engine

మీనన్ డీసిల్ ఇంజన్లు నిజంగా రైతుల ఆప్తమిత్రులు. తమ పొలాలకు దక్కుగా నీరు పెట్టడంలో ఇవి రైతులకు సహాయం చేస్తాయి. నిర్మాణంలో దృఢమైనవి, సాంకేతికంగా విశుద్ధమైనవి. ఇవి ఉన్న వారికి తీర్థకాలం, సమర్థవంతమైన సేవకు కోటు ఉండదు.

ఏ అశ్వశక్తి ఇంజన్ని సెంట్రిఫ్యూగల్ పంపులకు నేరుగా జోడించవచ్చు. దానిని ఎక్కడికి కావాలంటే అక్కడికి మోసుకుపోవచ్చు. ఏ అశ్వశక్తి ఇంజనుకో ఎరక అదే యంత్రాన్నికూడా నడపవచ్చు.

మీనన్ ఇంజన్లు కొన్నవారికి సాంకేతిక సలహాలు పొందే లాభమూ, అమ్మకం తరువాత సర్వీసింగు, సరసమైన ధరలకు సరైన విడిభాగాలు అవసరమైనప్పుడల్లా పొందే సౌకర్యాలు ఆదనంగా లభిస్తాయి.

మీనన్ డీసిల్ ఇంజన్లు ఎంత మితవ్యయంతో కూడినవంటే, అవి శాశ్వతంగా రైతుల ఆప్తమిత్రులుగానే ఉంటాయి.

అంధ్ర ప్రదేశ్లం వారిచే అంగీకరించబడినవి!

మీనన్ & మీనన్
విక్రమనగర్ - కాళ్లాపూర్ మహారాష్ట్ర స్టేట్

ఆంధ్రప్రదేశ్‌కి సోల్ డిస్ట్రిబ్యూటర్లు :
ది అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ కంపెని.
4 & 5, దుర్గాభవన్, రాష్ట్రపతి రోడ్, సికిందరాబాదు-3 (ఆం.ప్ర.)

PH-168 (TT)

హోమియోపతి డాక్టర్ల సేవలు

పరిమిత కుటుంబం ఉద్యమానికి వినియోగించగలరట

పొర్లాచి, ఆగస్టు 19— పరిమిత కుటుంబ విధానాన్ని వ్యాప్తంచేసే అభిప్రాయంతో హోమియోపతి వైద్యుల సేవలను వినియోగించడానికి ప్రభుత్వం నిశ్చయించిందని కేంద్ర ఆరోగ్యమంత్రి డాక్టర్ చంద్రశేఖర్ నేడిక్కడ తమిళనాడు హోమియోపతి డాక్టర్ల సమావేశాన్ని ప్రారంభిస్తూఅన్నారు.

హోమియోపతికి పరిశోధనలు చేసేందుకుగాను కేంద్ర హోమియోపతి పరిశోధనా సంస్థను ఏర్పరచాలన్న హోమియోపతి సలహాసంఘం చేసిన సిఫారసును కేంద్రం ఆలోచిస్తున్నదని ఆయన వివరించారు.

హోమియోపతిలో పరిశోధనలు చేయడానికిగాను కృషి చేస్తున్న నాలుగు సంస్థలకు ప్రభుత్వం సహాయం చేస్తున్నదని, ఇందుకు నాల్గవ ప్రణాళికలో మరి అయిదు సంస్థలను ప్రోత్సహించే తలంపు వున్నదని డాక్టర్ చంద్రశేఖర్ స్పష్టం చేశారు.

ఏ వైద్య విధానమైనా శాస్త్రబద్ధంగా వుండాలని లేకపోతే అగౌరవకారకం అవుతుందని, హోమియోపతిని సక్రమంగా అధ్యయనంచేసి అమలుపరచినపుడు దేశ భవిష్యత్తుకు దోహదకారి కాగలదన్న అభిప్రాయం ఆయన వ్యక్తం చేశారు.

ఆంధ్రప్రదేశ్ ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలు హోమియోపతి కళాశాలలను ప్రారంభించాయని అన్నారు.

రోడ్ రవాణా సంస్థ ఉద్యోగుల సీనియారిటి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 19— ప్రాంతీయ ప్రాతిపదికపైన రోడ్డు రవాణా సంస్థ ఉద్యోగుల సీనియారిటిని నిర్ణయించాలన్న మేనేజ్‌మెంట్ నిర్ణయం పారిశ్రామిక తగాదాల చట్టంలోని 9 (ఎ) సెక్షన్‌కు విరుద్ధంగా వున్నదని రవాణా సంస్థ ఉద్యోగుల సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ జి. సుబ్బారావు తెలియజేశారు.

కార్పొరేషన్ వారు తీసుకున్న ఈ నిర్ణయం ఏక పక్షంగా వున్నదని, లోగడ వారు చేసిన నిర్ణయానికి ఇది భిన్నంగా వున్నదని ఆయన విమర్శించారు.

ఈ నిర్ణయానికి విరసన తెలుపవలసిందిగా ఉద్యోగులకు ఆయన పిలుపు ఇచ్చారు.